నందివాహనంపై కపిలేశ్వరుడు : కిటకిటలాడిన శైవాలయాలు

తిరుపతి,మార్చి 8ప్రభాతవార్త: ఆధ్యాత్మిక నగరం తిరుపతిలోని శైవాలయాలన్నీ శుక్రవారం ఉదయం నుండి భక్తులతో కిటకిట లాడాయి. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయాన్నిటినీ పుష్పాలతో,రంగురంగుల విద్యుద్దీపాలతో సర్వాంగసుందరంగా భక్తిపారవశ్యం ఉట్టిపడేలా అలంకరణలు చేశారు. ముఖ్యంగా టిటిడి ఆధ్వర్యంలోని కపిలే శ్వరస్వామి ఆలయం, తిలక్‌రోడ్డులోని శివాలయం, మంచినీళ్ళగుంటలోని ఆల యం, అవిలాలలోని కపిలేశ్వర ఆలయాలు, తొండవాడ అగస్తేశ్వరస్వామి ఆలయం, వెదళ్ళ చెరువు జ్యోతిర్లింగేశ్వర స్వామి ఆలయాలు భక్తులతో నిండిపోయాయి. ఎక్కడ చూసినా ఓంనమః శ్శివాయ నామస్మరణలు ప్రతిధ్వనించాయి. భక్తులకు ఆలయాల్లో నిర్వాహకులు చక్కటి ఏర్పాట్లు చేశారు. తీర్థప్రసాదాలు అందజేశారు. కపిలేశ్వరునికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం ఉదయం సోమస్కంధమూర్తి భోగితేరులో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రిఅధికార నందివాహనం జరిగింది. మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా కపిలేశ్వరస్వామి కల్యాణోత్సవం వేడుకగా జరగనుంది. ఈ కార్యక్రమాల్లో ఆలయ డిప్యూటీఈఓ దేవేంద్రబాబు, ఎఇఒ సుబ్బరాజు, ఆలయ సూపరింటెండెంట్ భూపతి,ఆలయ ఇన్‌స్పెక్టర్లు రవికుమార్, బాలకృష్ణ, పాల్గొన్నారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

ఓంకార నినాదంతో...
మారుమోగిన దక్షిణకైలాసం

శివయ్య సన్నిధిలో భక్తజన సందోహం

(శ్రీకాళహస్తి - ప్రభాతవార్త)

మోక్ష ప్రదాత..మూగజీవాలకు ముక్తి అనుగ్రహించిన పరమేశ్వరుడు, స్వయం భువు శ్రీకాళహస్తీశ్వరుడు కొలువు దీరిన దక్షిణకైలాసం భక్తుల ఓంకార శివనామస్మరణలతోమారుమ్రోగింది. భక్తుల ఓంకార శంఖారావనాదాలు, ఇంకో వైపు ఢమరుక నాధాలుతో దక్షిణకైలాసం శివోహం అంటూ భక్తిపారవశ్యంతో పుల కించింది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కైలాసగిరి పంక్తుల్లో కొండాకోనల్లో వెలసిన శివాలయాలు భక్తజన సంద్రంలా మారి ఆధ్యాత్మిక శోభతో అలరించాయి. నశ్రీకాళహస్తీశ్వరుని కృపాకటాక్షాలు అందుకోడానికి భక్తజనం తెల్ల వారు జామునుంచే శివయ్య జాగారానికి బారులుతీరారు.మహిళలు ఉపవాస దీక్షలతో మొక్కులుకట్టి సంతానంకోసం ముత్తైదు తనంకోసం దేవేరి జ్ఞానాంబకు ముడుపులు కట్టారు.

శోభించిన శ్రీకాళహస్తీశ్వరాలయం:

శ్రీకాళహస్తీశ్వరాలయం మహాశివరాత్రి పర్వన సందర్భంగా పుష్పాలంకరణలు విద్యుత్ దీపాల అలంకరణలతో శోభాయమానంగా కనువిందుచేసింది. అటు బెంగుళూరుపుష్పాలు,మరోవైపుపచ్చటి అరటి మామిడి తోరణాలతో శోభితం మారగా విద్యుత్ దీప కాంతులతో ధగధగా మెరిసింది. అంతేకాక స్వర్ణశోభిత ఆలయానికి పచ్చటి తోరణం తోడైభక్తులకు మనో వికాసం కలిగించింది. చూడడానికి కళ్లు చాల వన్నట్లు భక్తులుఆధ్యాత్మిక ఆనందంతో సంబరపడ్డారు. కాగా వాయులింగేశ్వరుని దర్శనానికి సుదూర ప్రాంతాలనుంచి మరియు స్థానిక చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తెల్లవారుజామునుంచే ఆలయానికి తరలివచ్చారు. ఉదయం రెండుగంటల నుంచే సర్వదర్శనానికి అనుమతించడంతో ఆయా క్యూలైన్లలో రద్దీలేకుండా వచ్చిన జనం వచ్చినట్లే సుదర్శనం చేసుకుని వెళ్లిపోయారు. సుమారు లక్ష మందిశివయ్యను దర్శించుకున్నట్లు అంచనా. పోలీసులు చక్కటి బందోబస్తు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారు. డిఎస్‌పి ఉమామహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సిఐలు, ఎస్‌ఐలు చక్కటి సమన్వయంతో బందోబస్తు నిర్వహించారు. దేవస్థానం సిబ్బంది కూడా చక్కటి ఏర్పాట్లు చేసి భక్తులకు సహకారంఅందించారు. కాగా ఉదయం నుంచి సాయంత్రం వరకు కూడా నిరంతరాయంగా భక్తులకు ఆలయం తరపున ప్రసాదాలు అందించారు. అదేవిధంగా ఆలయంలోపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు నీళ్లప్యాకెట్లు, పాలును పంపిణీచేశారు. పవిత్ర స ్వర్ణముఖినదిలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్క రించుకుని పలువురు పెద్దల ఆత్మశాంతికోసం పిండప్రదానాలు చేశారు.

ఆ ఇద్దరి చొరవ అభినందనీయం:

ఆలయం నుంచి గ్రామోత్సవానికి వస్తున్న స్వామిఅమ్మవారు

ఈ సారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో కీలకమైన శివరాత్రి పర్వదినాన్ని స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి,ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు నాలుగు రోజులుగా ఆలయంలో తిష్టవేశారు. రేయింబవళ్ళు చర్చించుకుంటూ చర్యలుతీసుకున్నారు. రెండు రోజులుగా ఇరువురు కంటిమీద కునుకు లేకుండా శ్రమించారు. శివరాత్రి పర్వదినాన శాసనసభ్యుడు స్వామి గర్భగుడి వద్ద, చైర్మెన్ అమ్మవారి ఆలయం వద్ద ఇఓ వి.యస్.నాగేశ్వరరావు గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద తిష్ట వేశారు.

దర్శనానికి వచ్చిన భక్తులకు పండ్లు అందిస్తున్న ఎంఎల్ఏ

రెండవ సారీ... అంజూరుకే శివయ్య సేవా భాగ్యం

మార్పులు చేర్పులతో ధర్మకర్తల మండలి ఏడాది పాడిగింపు

ఎమ్మెల్యే బియ్యపు మధుసూధనరెడ్డి ఆధ్వర్యంలో కొలువు తీరిన కొత్త పాలకమండలి

శ్రీకాళహస్తి, మార్చి 8 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరస్వామి ధర్మకర్తల మండలి పగ్గాలు రెండవ సారి అంజూరు తారక శ్రీనివాసులుకు వరించింది. ఆయన చేసిన సేవలే ఆయనకు రెండవ సారి శివయ్య కల్పించారని భావిస్తున్నారు. ఆయన హయాంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన చేసి, అమలు చేసారు. ఆయన చేసిన సేవలే ఆయనకు మరో సారి అవకాశం కల్పించారని చెప్పవచ్చు. రెండవసారి ధర్మకర్తల మండలిలో కొన్నిమార్పులు చేర్పులతో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి రూపకల్పన చేసి సాధించారు. ఒక సంవత్సరంపాటు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ధర్మకర్తల మండలి సభ్యులుగా అంజూరు తారక శ్రీనివాసులు, జల్లి క్రిష్ణయ్య,ఎన్.జయశ్యామ్, కొండుగారి క్రిష్ణకుమార్, సి.ప్రకాశం పంతులు, పసల సుమతి, డి. జయమ్మ, ఎస్.లక్ష్మి, ఎం. రమప్రభ, వి చెంచులత, కొండుగారి సునీత, జె.భారతి, పెద్దిరెడ్డి మల్లికార్జున్‌రెడ్డి, పి.సుబ్బారామగుప్త, ఆవలపాటి శ్రీనివాసులు, ఎస్.ఎం.కె. శ్రీకాళహస్తీశ్వర గురుకుల్‌లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ప్రత్యేక ఆహ్వానితులు:

శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి దేవస్థానంకు ప్రత్యేక ఆహ్వానితులను దేవాదాయశాఖ నియమించింది. ప్రత్యేక ఆహ్వానితులుగా జూలుగంటి సుబ్బారావు, చింతా మణి పవన్‌కుమార్, ఎన్. సుబ్రమణ్యం, కె. శోభ, పి.నీల, పుట్టు లీలావతి, కె. మీనాక్షి, బి. పవన్‌కుమార్, కంఠా ఉదయ్‌కుమార్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు.

జగన్ చొరవతోనే పుంగనూరు అభివృద్ధి : పెద్దిరెడ్డి

పుంగనూరు,మార్చి 8 ప్రభాతవార్త : పుంగనూరును ఐదేళ్ళలో పదింతలు వృద్ధి చేయడానికి కారణం ముఖ్య మంత్రేనని, ఈఘనత సిఎంకే చెల్లుతుందని రాష్ట్ర అటవీ, విద్యుత్, శస్త్రసాంకేతిక ,భూగర్భ వనరుల శాఖల మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం పట్టణంలో రూ.235కోట్లతో నిరి ్మంచిన జడ్పీ అతిథిగృహాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా బహిరంగ సభలో ఆయన మాట్లా డుతూ పుంగనూరు అభివృద్ధిలో తన పాత్ర వంతెనలాంటిదని, అయితే, ఇప్పటి వరకు అందిన సాయాలన్నీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే చెల్లుతుందన్నారు. పుంగనూరు సేవకు తాము అంకితభావంతో ఉన్నామని, ఊరి అభివృద్ధిని అడ్డుకున్న చంద్రబాబు నాయుడు ఏముఖం పెట్టుకుని పుంగనూరుకు వస్తారో చూడాలన్నారు. ఎంపి ఎన్ రెడ్డెప్ప,జడ్పీ సిఇఓ గ్లోరియా, మైనార్టీకార్పొరేషన్ ఈడిప్రభాకర్‌రెడ్డి,వైకాపా నాయకులు కొండవీటి, వెంకటరెడ్డి యాదవ్, మున్సిపల్ ఛైర్మన్ అలీంబాషా, ఎంపిపి అక్కిసాని భాస్కరరెడ్డి, నాయకులు జింకాచలపతి, కృష్ణమూర్తి, కాంట్రాక్టర్‌మురుగప్ప,ఆర్టీసి మజ్దూర్ యూనియన్ ఛైర్మన్ జయరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

యువతకు చంద్రబాబుతోనే భవిష్యత్తు : కంచర్ల

కుప్పం, మార్చి 8 ప్రభాతవార్త : రాష్ట్రంలో ఉన్న యువతకు తెదేపా అధినేత చంద్రబాబునాయుడుతోనే భవిష్యత్తు సాకారం కానుందని ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ ఛైర ్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానికఎన్టీఆర్ భవన్‌లో గుడుపల్లె మండలం గుండ్లసాగరం గ్రామానికి చెందిన యువత పార్టీలో చేరారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కన్వీనర్ ఆర్. చంద్రశేఖర్, మాజీ ఎంపిపి జిఎం రాజు పాల్గొన్నారు.

చంద్రబాబు రుణం తీర్చుకుందాం : ఎమ్మెల్సీ

శాంతిపురం, మార్చి 8 ప్రభాతవార్త : కుప్పం నియోజకవర్గాన్నిఅభివృద్ధి చేసిన ఘనత తెదేపా అధినేత చంద్రబాబు నాయుడుదేనని ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. శుక్రవారం సొన్నేగాని పల్లిలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ పాలనలో ఏం అభివృద్ధి జరిగిందో ప్రజలు గుర్తించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నేత డా॥ బిఆర్ సురేష్‌బాబు, నేతలు విశ్వనాథనాయుడు, జనార్ధనరెడ్డి, ఉదయ్‌కుమార్, మణి, రమేష్, నాగరాజు, మంజునాథరెడ్డి, మునేగౌడు, విజయకుమార్, శివ, గోవిందరాజులు, నాగభూ షణం, అనసూయ, చంద్రకళ, సుగుణమ్మ, శ్యామలమ్మ, పౌలారాణి, రూప, హేమ పాల్గొన్నారు.

వికాసమా.. విలాపమా !?

రోజా అభ్యర్థిత్వంపై రాని స్పష్టత

అసమ్మతీయుల నిరసనలు -అస్మదీయుల ధైర్యవచనాలు

పుత్తూరు, మార్చి 8 ప్రభాతవార్త : అసెంబ్లీ ఎన్నికల షెడ్యూలు విడుదలకు సమయం దగ్గర పడుతున ్నప్పటికీ నగరి నియోజకవర్గానికి వైసిపి నుంచి పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజాకు టిక్కెట్ ఇచ్చే విషయమై వైసిపి అధిష్టానం కాలయాపన చేస్తూ వుండడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అభ్యర్థుల నిర్ణయంలో ఎవుడూ ఆలస్యం చేసే తెలుగుదేశం అధిష్టానం ఈ సారినగరి నియోజకవర్గానికి తెలుగుదేశం అభ్యర్థిగా గాలి భానుప్రకాశ్ అభ్యర్థిత్వాన్ని ప్రకటించి రెండు వారాలు గడుస్తో ్తంది. ఈ నేపథ్యంలో వైసిపికి రాష్ట్ర స్థాయిలో సేవలందిస్తూ, మంత్రిగా వుండి కూడా రోజాకు టిక్కెట్ విషయంలో అధిష్టానం మీనమేషాలు లెక్కించడం వెనుక మర్మ మేంటో ఆ పార్టీ క్యాడర్‌కే అర్థం కావడం లేదు. రోజాకు కాకుండా మరెవరికి టిక్కెట్ ఇవ్వగలరని కొందరు నాయకులు మేకపోతు గాంభీర్యంతో పైకి చెబుతున్నా సన్నిహితులతో ఆమెకు కాక ఇంకెవరికైనా టిక్కెట్ వస్తే ఎలా అని కలవ రపడుతున్నారు. రోజాకు టిక్కెట్ విషయం ఒక కొలిక్కి రాకపోవడానికి ప్రధాన కారణం ఐప్యాక్ నివేదికలో ఆమెకు ప్రజా వ్యతిరేకత వుందని బయటపడిందని పార్టీలో వుంటూ ఆమెను వ్యక్తిగతంగా వ్యతిరేకించే వారు చెబుతున్నారు. నియో జకవర్గంలోని అయిదు మండలాల నుంచి మండలానికి ఒక నాయకుడు పార్టీ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కళత్తూరు నారాయణ స్వామిల వద్దేకాకుండా ఏకంగా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వద్ద కూడా ఆమె, ఆమె కుటుంబ సభ్యులు నియోజకవర్గంలో తీవ్ర అవినీతికి పాల్పడుతున్నారని గత రెండేళ్లుగా ఏకరువు పెడుతూనే వున్నారు. అవినీతికి ఆధారాలు కూడా వారికి చూపించామని బహిరంగంగా చెబుతున్నారు. ఈ అసమ్మతి సెగలనుఆర్పడానికి ప్రయత్నించకపోగా, అసమ్మతి నాయకులను రోజా పూర్తిగా పక్కనపెట్టడంతో చినికి చినికి గాలివాన అయినట్టు అసమ్మతి కాస్తా తీవ్రరూపం దాల్చింది. గత నెలలో చిత్తూరులో వడమాలపేట, నింద్ర జడ్పీ టిసిలు మురళీధర్‌రెడ్డి, మల్లీశ్వరిలు మాకు రోజా వద్దు... జగన్ ముద్దు... అని పత్రికాముఖంగా ప్రకటించారు. వీరిద్దరితో పాటు పుత్తూరుకు చెందిన డి.ఎన్.ఏలుమలై (అమ్ములు), రవిశేఖర్‌రాజు, నింద్రకు చెందిన రెడ్డివారి భాస్కరరెడ్డి తదితరులు తిరుపతిలో పత్రికా సమావేశం నిర్వహించి రోజాకు టిక్కెట్ ఇస్తే ఓడిపోతారని, వేరే ఎవరికైనా టిక్కెట్ ఇస్తే తామంతా కలిసికట్టుగా పార్టీని గెలిపిస్తామని స్పష్టం చేశారు.

అభ్యర్థిత్వ నిర్ణయంలో డైలమా నిజమేనా !

మంత్రి రోజాకు అధిష్టానం టిక్కెట్ ఇవ్వడానికి డైలమాలో పడిందనే విషయం నిజమేనని జరుగుతున్న పరిణామాలను బట్టి తెలుస్తోంది. మొదటి నుంచి వైసిపిలో జిల్లాను నడిపించే మంత్రి పెద్దిరెడ్డికి వ్యతిరేకంగా వుండడం, అసమ్మతిని తేలికగా తీసుకోవడం, ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పక్కాగా నమ్మే ఐప్యాక్ నివేదికలను పట్టించుకోకపోవడం, తనపై వచ్చే అవినీతి ఆరోపణలను కొట్టిపారేయడం వంటి పలుఅంశాలు అధిష్టానాన్ని ఆలోచనలో పడేశాయనడంలో ఎటువంటి సందేహం కనిపించడం లేదు. పుత్తూరులో సుమారు 50 ఎకరాల గ్రానైటు గనుల లైసెన్స్‌ల మంజూరు వెనుక పెద్ద... మంత్రి వున్నారని తెలిసినా రోజా అనుచర వర్గం దానిని బహిరంగంగా వ్యతిరేకించింది. వైసిపికి చెందిన మునిసిపల్ ఛైర్మన్, వైస్‌ఛైర్మన్‌లు ఇతర ప్రజా ప్రతినిధులు పర్యావరణ పరిరక్షణను పట్టించుకోకుండా గనులకు ఎలా లైసెన్స్‌లు ఇస్తారని అధికారులను నిలదీశారు. దీనిపై తిరుపతికి కలెక్టర్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ పరిణామం పెద్ద... మంత్రికి తీవ్ర ఆగ్రహం తెప్పించింది. రోజాపై వ్యతిరేకతకు బలమైన పునాది పడింది ఇక్కడే. ఐప్యాక్ నివేదికలు పెద్ద... మంత్రి చెప్పినట్టు తయారవుతాయని రోజా అనుచరులు తరచూ చెబుతుంటారు. అందుకని వాటిని కూడా నిర్లక్ష్యం చేశారు. అసమ్మతి వాదులవి తాటాకు చప్పుళ్లని భజన బృందం చెప్పిన మాటలను నమ్మి వారిని తొక్కిపారేశానని బీరాల పలికారు. పుత్తూరు మునిసిపల్ ఛైర్మన్ పదవి ఇవ్వడం కోసం తన నుంచి 50 లక్షల రూపాయలకు పైగా డిమాండ్ చేశారని, ఆ మేరకు 29 లక్షలు ఇచ్చామని దళిత వర్గానికి చెందిన కౌన్సిలర్ భువనేశ్వరి గట్టిగా ఆరోపించారు. ఈ ఆరోపణలను కూడా సరైన రీతిలో తిప్పికొట్టలేకపోయారు. నియోజకవర్గం లోని నగరి, విజయపురం, పుత్తూరు మండలాల్లో మట్టి, గ్రావెల్ ఇష్టానుసారంగా తరలిపోవడంలో రోజా, ఆమె కుటుంబీకుల పాత్ర వుందని వచ్చిన బలమైన విమర్శలను సైతం నిర్మాణాత్మకంగా ఖండించలేకపోయారు. ముఖ ్యంగా గత ఏడాది నగరికి ముఖ్యమంత్రి జగన్ వచ్చినపుడు అసమ్మతి నాయకురాలు, ఈడిగ కార్పొరేషన్ ఛైర్మన్ కె.జె.శాంతి, మంత్రి రోజా ఇద్దరి చేతులను ఆయన కలపడానికి ప్రయత్నించినపుడు మంత్రి రోజా చేయి వెనక్కి లాక్కున్నారు.

ధీమాగా కార్యక్రమాలు:

తనకు టిక్కెట్ ప్రకటనలో ఆలస్యం జరుగుతున్నా, అసలు టిక్కెట్టే రాదని ప్రచారం జరుగుతున్నా సరే మంత్రి రోజా మా త్రం ఎక్కడా తొట్రుపాటు పడడం లేదు. మొక్కవోని ధైర్యంతో నియోజకవర్గంలో గత కంటే ఎక్కువగా అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నారు. ఆమె ముఖంలో ఎక్కడా టిక్కెట్ వస్తుందా, రాదా అనే దిగులు, భయం కనిపించడం లేదు. సరికదా తనకు కాక వేరెవరికీ టిక్కెట్ రాదనే ధీమాతో నియోజకవర్గంలో పలు వర్గాలు, యూనియన్లు, గ్రూపులను పిలిచి వారిని గౌరవించి, సత్క రిస్తున్నారు. ముస్లిమ్ పెద్దలు, బలిజ సంఘం సభ్యులు, టైలర్స్ సంఘం ఇలా పలు సంఘాలను పిలిచిమంచి భోజనం పెట్టి, తాంబూలంతో వస్త్రాలు అందిస్తు న్నారు. కొందరు తనకు అనుకూలంగా వున్న పాత్రికేయులను సతీసమేతంగా పిలిచి రెండు, మూడు రకాలుగా సత్కరించారు. అన్నదానం, వస్త్ర దానం, ఆర్థిక సాయాలు ఎడాపెడాచేస్తున్నారు.సమావేశం పెట్టి మహిళా టీచర్లను బలవంతంగా రప్పించారని ఆరోపణలు వున ్నప్పటికీ వచ్చిన వారందరికీ వారి స్థాయికి తగినట్టుగా చీరలుపంపిణీ చేశారు. ఎమ్మెల్యేగా ప్రతిపక్షంలో వున్నపుడు అందరినీ కలుపుకుని వెళ్లిన రోజా ప్రస్తుత ప్రభుత్వంలో మంత్రి అయిన తర్వాత అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారనడం అబద్ధం కాదు. ప్రకృతిపరంగా రోజా పువ్వు చుట్టూ ముళ్లున్నట్టే...తన చుట్టూ తానే ముళ్లకంచె నిర్మించుకున్నట్టు రాజకీయాల్లో రెండు దశాబ్దాలుగా ఆమెను గమనిస్తున్న వారికి అర్థమైపోతుంది.

నంది వాహనంపై భోళాశంకరుడు-సింహవాహనంపై దేవేరి

-కిటకిటలాడిన శ్రీకాళహస్తి మాడావీధులు

నంది, సింహ వాహనంపై శివయ్య అమ్మవారి దర్శనం

శ్రీకాళహస్తి, మార్చి 8 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయం మహాశిరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి కన్నుల పండువగా నంది వాహనంపై కైలసనాధుడు దర్శనమిచ్చారు. అమ్మవారు సింహా వాహనంపై భక్తజనకోటికి దర్శనమిచ్చారు. వైష్ణవాలయాల్లో గురుడసేవకు ఎంతటి ప్రాముఖ్యత ఉందో శ్రీకాళహస్తీశ్వరుడుకి మహశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో నందిసేవకు అంతే ప్రాముఖ్యత ఉంది. అర్ధరాత్రి దాటిన తర్వాత స్వామి అమ్మవార్ల లాకర్లో ఏడు వారాల నగలతో చక్కగా అలంకరించి నగరోత్సవానికి తీసుకవచ్చారు. స్వామిఅమ్మవార్లను అలయంలో ముస్తాబు చేసి బొయిలు మోసుకుంటూ ఉత్తర గోపురం నుంచి పట్టణానికి తీసుకవచ్చారు. దేవాంగుల మండపంలో స్వామి అమ్మవార్లను దించి బంగారు నంది వాహనంపై స్వామి వారిని, బంగారు సింహవాహనంపై అమ్మవారిని ప్రతిష్టించారు. సాధారణంగా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో పదిరోజుల వాహనాలకు ఎంతో ప్రాశ్యస్తం ఉంది. మొదటి రాత్రి దేవరాత్రి రెండవ రాత్రి భూత రాత్రి మూడవరాత్రి గంధర్వ రాత్రి నాల్గవ రాత్రినాగరాత్రి ఐదవరాత్రిని శివరాత్రి అంటారు.సాగర మదనంలో ఉద్భవి ంచిన హాలహాలాన్ని తాకిన పరమేశ్వరుడు కన్నురెప్పపాటు విశ్రయించటంతో అందోళచెందిన భక్తులు దేవతలు హాలహాలాన్ని సేవించిన భోళాశంకరుడు మేల్కొన్నగా భక్తులు అనందోత్సాహాలతో అయనను నందిపై ఊరేగించారని చెబుతారు.అందుకే శివుడు నీలకంఠుడై మత్యంజుయుడైనా సందర్భ ంగా నిర్వహించే ఉత్సవాలను నందిసేవ అంటారు.ఈ సేవకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. రాత్రి 11 గంటలనుంచి వేకువ జాము వరకు స్వామిని నందిపై దర్శించుకోవటం శ్రేయస్సు కరమని అందుకే శివరాత్రి జనజాగరణల్లో నంది సేవకు అత్యంత ప్రాముఖ్యత ఉందంటారు. శుక్రవారం రాత్రి 12 గంటలకు పైగా ఉత్సహంగా నందిసేవ ప్రారంభమై ంది.

భక్తుల సందడి...

నంది సేవకు గతంలో ఎన్నడూ హాజరు కానంత మంది భక్తులు హాజరయ్యారు. ఎటు చూసినా భక్త జనులే దర్శనమిచ్చారు.ఉత్సవం పట్టణంలోని నాలుగుమాడ వీధుల్లో భారీ ఎత్తున బాణ సంచా కాలుస్తూ శోభాయమానంగా సాగింది.ముందు ఒంగోలు నుంచి వచ్చిన రెండు నందులు ప్రత్యేకా కర్షణగా మారాయి.బొమ్మ ఏను గులు ఎంతో ఆకర్షణీ యంగా మారింది. హైదరాబాదు బ్యాండుమేళాలు, కేరళ పంచవాయిద్యాలు, సంప్రదాయ డోలు సన్నాయిల నాదాలు, కోలాటాలు, వేద పండితుల వేద ఘోషతో ఉత్సవం సాగింది. ఉత్సవంతో పాటు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి దంపతులు, కుమార్తె బియ్యపుపవిత్రారెడ్డి, కుమా రుడు ఆకర్షరెడ్డి, ధర్మకర్తలమండలి చైర్మెన్ అంజూరుతారక శ్రీనివాసులు కొత్తగా నియమించబడిన సభ్యులు, ప్రత్యేకాహ్వానితులు ఉత్సవం కన్నుల పండువగా సాగింది.

కాణిపాకంలో ఘనంగా మహాశివరాత్రి

మణికంఠేశ్వరాయంలో స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలను ఊరేగింపుగా తీసుకువెళుతున్న దృశ్యం

కాణిపాకం, మార్చి 8 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీమరగధాంబిగా సమేత మణికంఠేశ్వరాలయంలో శుక్రవారం మహా శివరాత్రి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈవేడుకల్లో పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్.బాబు ముఖ్య అతిథిగా విచ్చేసి ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశు, ఉభయదారులతో కలసి స్వామి,అమ్మవార్లకు దేవస్థానం తరపున ప్రధానఆలయం నుండి పట్టు వస్త్రాలను సమర్పించారు.ఇదిలా వుండగా ఆలయ ంలో స్వామి అమ్మవార్ల మూలవిరాట్‌లకు ఉదయం ఆలయ అర్చకులు సంప్రదాయం ప్రకారం శాస్త్రోక్తంగా మహాన్యాసపూర్వక రుద్రాభిషేకా లను, పూజ లను నిర్వహించి ధూపదీప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. మహాశివరాత్రి సందర్భంగా ఉదయం నుండి రాత్రి వరకు మణికంఠేశ్వరాలయంభక్తుల రద్దీతో కిటకిటలాడింది. స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన నందివాహనంపై స్వామి, అమ్మవార్లను వుంచి మంగళవాయిద్యాల నడుమ ఘనంగా ఊరేగించారు. ఆలయ మాజీ ఛైర్మన్ జగన్నాధరెడ్డి, స్థానిక నాయకులు గోపీనాధన్, మూర్తి,బాబు తదితరులు పాల్గొన్నారు.

మహిళలతోనే ఆరోగ్య సమాజ ఆవిష్కరణ

– అడిషనల్ ఎస్పీ ఆరీఫుల్లా

చిత్తూరు, మార్చి 8 ప్రభాతవార్త:

మహిళలతోనే ఆరోగ్యసమాజ ఆవిష్కరణ సాధ్యమనిఅడ్మిన్ అడిషనల్ ఎస్పీ ఆరీ ఫుల్లా పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని శుక్రవారం జిల్లా పోలీస్ ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో మహిళా కుటుంబాలు, ఉద్యోగులకు అపోలో హాస్పిటల్ సౌజన్యంతో హెల్త్‌క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దిశా డిఎస్పీసుధాకర్‌రెడ్డి,ఏఆర్‌డిఎస్పీ మహబూబ్‌బాషా,అడ్మిన్ ఆర్ఐ నీలకంఠేశ్వ రరెడ్డి, నగర ఇన్‌స్పెక్టర్లు విశ్వనాథరెడ్డి, ఉలసయ్య, రవిశంకర్‌రెడ్డి, కుల్లయప్ప, లక్ష్మణన్, మనోహర్, బాలయ్య, అపోలో ఆసుపత్రి డాక్టర్లు, పోలీస్ కార్యాయల ఎఎఒ దస్తగిరి, పోలీస్ వెల్ఫేర్ డాక్టర్ లావణ్య, పోలీసు అసోసియేషన్ ప్రెసిడెంట్ ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తలకోనలో తెదేపా ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

యర్రావారిపాలెం మార్చి8ప్రభాతవార్త

తలకోనలో మహా శివరాత్రిని పురస్కరించుకుని తెదేపా ఆధ్వర్యంలో శుక్రవారం పలు సేవాకార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు నిరంతరాయంగా ఉదయం నుంచి మజ్జిగ, పులిహోర, తాగునీరు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలు గుదేశం నాయకులుదేశిరెడ్డిరఘునాథ,మహేష్‌నాయుడు,కేశవనాయుడు, బొమ్మల జగదీష్, వేణుగోపాల్‌నాయుడు,కటారిఅమరనాథరెడ్డి, జైపాల్‌రెడ్డి, బాలయ్య, సురేంద్ర నాయుడు,ఉమారెడ్డి, హనుమంతు,చంద్రబాబు, గోపిపాల్గొన్నారు

కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్‌లో ఘనంగా మహిళా దినోత్సవం

కుప్పం, మార్చి 8 ప్రభాతవార్త

కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘన ంగా నిర్వహించారు. పిఇఎస్ వైద్య కళాశాలలో పనిచేస్తున్న సైక్రియాటిస్ట్ డా॥ శ్రీలత ముఖ్యఅతిథిగాహాజరైప్రసంగించారు. కాలేజ్ ఛైర్మన్ బిసి నాగరాజ్ మాట్లాడుతూ మహిళలు చట్టాలపైఅవగాహన కలిగి ఉండాలన్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా॥ సుధాకర్‌బాబు, వైస్ ప్రిన్సిపాల్ డా॥ భాస్కరన్, మహిళా సాధికార ప్రతినిధులుకవిప్రియ, సత్యవేణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ భరత్ సమక్షంలో ఉప సర్పంచ్ సొంతగూటికి

కుప్పం, మార్చి 8 ప్రభాతవార్త

రామకుప్పం మండలం గొరివిమాకులపల్లి పంచా యతీ ఉప సర్పంచ్ జగన్నాథం శుక్రవారం ఎమ్మెల్సీ ,జిల్లావైకాపా అధ్యక్షుడుభరత్ సమక్షంలో మరలా వైకాపాలో చేరారు. ఇటీవలే కొంతమంది తనకు మాయమాటలు చెప్పి తెదేపా కండువా కప్పినట్లు జగన్నాథం పేర్కొన్నారు స్థానిక నేతలు పాల్గొన్నారు.

మల్లేశ్వరస్వామికి పట్టువస్త్రాల సమర్పణ

కుప్పం, మార్చి 8 ప్రభాతవార్త

గుడుపల్లె మండలంమల్లప్ప కొండపై వెలసిన శ్రీ మల్లేశ్వరస్వామికి ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్ ఆయన సతీమణి దుర్గాపద్మినిలు పట్టు వస్త్రాలు సమర్పించారు. కార్యక్రమంలో జడ్పీటిసి కృష్ణమూర్తి, సర్పంచ్ అమరనాథ్, కుప్పం కన్వీనర్ హెచ్ఎం మురుగేష్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

కుప్పం సరిహద్దు కర్ణాటక రాష్ట్రం కోటిలింగాల ఆలయంలో మహాశివరాత్రి సంద ర్భంగా రంగురంగుల విద్యుద్దీపాలు,పుష్పాలతో అలంకరించిన 108 అడు గుల మహాశివలింగం. ఈ క్షేత్రంలో ఉదయం నుంచే భక్తజనకోటి పోటెత్తారు. వివిధ ఆలయాల్లో భక్తులు పూజలు జరిపారు. **ప్రభాతవార్త. కుప్పం**

కలలకు రెక్కలు పథకం బాలికలకు ఓవరం

కుప్పంరూరల్, మార్చి 8 ప్రభాతవార్త

రాష్ట్రంలోని బాలికలు, యువతులు ఉన్నత విద్య చదివేందుకు తెదేపా అధినేత చంద్రబాబునాయుడు,జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌లు ప్రకటించిన కలలకు రెక్కలు పథకం వరంలాంటిదని కుప్పం నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షు రాలు అనసూయ అన్నారు. శుక్రవారంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహిళా సాధికారతకు చంద్రబాబు పెద్దపీట వేస్తారన్నారు. కలలకు రెక్కలు పథకం పొందాలనుకునేవారు 9261292612నెంబరుకు లేదా కలలకు రెక్కలు.కామ్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. సమావేశంలో మహిళా నేతలు యశోదమ్మ, సుగుణమ్మ, పుష్ప, శకుంతల, నవనీత తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు సిఎం కావాలని మసీదులో ప్రార్థనలు

రామకుప్పం, మార్చి 8 ప్రభాతవార్త

మండలంలోని బళ్ల, గెర్నిపల్లి గ్రామాల్లోని మసీదుల్లో తెదేపా నేతలు, మైనార్టీలు ఈసారి చంద్రబాబునాయుడు సిఎం కావాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు.కార్యక్రమంలో ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, పరిశీలకుడు గాజుల ఖాదర్‌బాషా, నేతలు జాకీర్, సర్దార్, అన్సర్,ఉమ్మర్,రఫీ, జమీర్, సలాంసాబ్, చాంద్‌బాషా, ఆనందరెడ్డి, మునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అరగొండలో

అరగొండలో శ్రీస్వయంభువనేశ్వరాలయంలో మహాశివరాత్రి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంతో స్వామి అమ్మవార్లకు అర్చకులు ఉదయం ప్రత్యేక అభిషేకాలను, పూజలను నిర్వహించారు.

కాళభైరవునికి గణనాధుని పట్టువస్త్రసాల బహూకరణ

తవణంపల్లె, మార్చి 8 ప్రభాతవార్త:

తవణంపల్లె శ్రీకాళభైరవేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం తరపున శుక్రవారం పట్టువస్త్రాలను సమర్పించారు. ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి,అర్చకులు తవణంపల్లె చేరుకుని స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈకార్యక్రమంలో కాణిపాకం ఆలయ అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు. అర్ధగిరి ఆలయం తరపున పట్టువస్త్రాలు సమర్పణ అర్ధగిరి శ్రీవీరాంజనేయస్వామి దేవస్థానం నుండి శ్రీకాళభైరేశ్వరాలయంకు పట్టువవస్త్రా లనుస మరి ంచారు. వారికి ఆలయ ఈఓఎన్‌వి.సుబ్బారెడ్డి, ఉత్సవ నిర్వహకులు మురు గేష్, చంద్రమోహన్ స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్ధగిరి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు, పాలకమండలి సభ్యులు సందీప్‌రెడ్డి, గిరిజమ్మ, మార్కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

కిటకిటలాడిన ఆలయాలు!!

కుప్పం : మహాశివరాత్రి సందర్భంగాకుప్పంలోని శివాలయాలు హరోంహరా శంభోశంకరా, ఓం నమశ్శివాయ నామస్మరణతో మార్మోగాయి. ఆలయాలు భక్తులతో కిటకిట లాడాయి. కుప్పం మండలంకొ గుంది దుర్గంపై వెలసిన శ్రీ దుర్గా మల్లేశ్వం స్వామి, శ్రీ విరూపాక్షేశ్వరస్వామికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మండలంలోని కూసూరు అటవీ ప్రాంతంలో వెలసిన శ్రీ కైలాస పరమేశ్వరుడి ఆలయంలో సైతం ప్రత్యేక పూజలు నిర్వహించారు.గుడుపల్లె మండలం మల్లప్ప కొండపై వెలసిన శ్రీ మల్లేశ్వరస్వామికి ఉదయం నుంచే అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. కుప్పం పట్టణం ప్యాలస్ ఎక్స్‌టెన్షన్‌లో వెలసిన శ్రీవిశ్వ శాంతి ఈశ్వరర్‌స్వామికి రు ద్రాభిషేకం,పూజలు చేశారు. భక్తులకు చంద్రబాబుకార్యదర్శిమనోహర్‌అన్నదానంజరిపారు. మణిస్వామి, అప్పిస్వామి, షణ్ముగం,భక్తులు పాల్గొన్నారు.

శాంతిపురం : మహాశివరాత్రి పండగను మండలంలో ప్రజలు ఘనంగా జరుపు కున్నారు. ఉదయం నుంచే శివాలయాలు భక్తులు కిటకిటలాడాయి. రాళ్లబు దుగూరు, తుమ్మిశి,అబకలదొడ్డి,ఎంకెపురం, బోయనపల్లి, జంగాలపల్లి, బెళ్లకో గిల, శాంతిపురం గ్రామాల్లో వెలసిన శివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. రాత్రి జాగరణ కోసం పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. ప్రజలు భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేపట్టారు.

సమాజంలో మహిళపాత్ర కీలకం

గంగాధర నెల్లూరు మార్చి8 ప్రభాతవార్త:

సమాజంలో మహిళ పాత్ర కీలకమని ఉపాధ్యాయుడు గంగాధరం అన్నారు. శుక్రవారం మహిళాదినోత్సవం సందర్భంగా అక్కనగారి పల్లె ప్రాథమిక పాఠశా లలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి గంగాధరంఅధ్యక్షత వహించారు. అనంత రం మహిళలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని దుర్గాదేవి, ఫార్మసిస్ట్ నాగలక్ష్మీ,సిఆర్పిలు కుమారి భూలక్ష్మి,డిజిటల్ అసిస్టెంట్ నాగేశ్వరి గంగాధర నెల్లూరుప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రెడ్డమ్మ,వాలంటీర్ మేమీ,హెల్త్‌సూపర్వైజర్ ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మహిళల భద్రత కోసం తెదేపా అధికారంలోకి రావాలి

యర్రావారిపాలెం,మార్చి8ప్రభాతవార్త

రాష్ట్రంలో మహిళల భద్రత కోసం తెలుగుదేశం అధికారంలోకి రావాలని ఆ పార్టీ యర్రావారిపాలెం మహిళాఅధ్యక్షురాలు కొమ్మక లక్ష్మీదేవి అన్నారు. శుక్రవారం ఆమె మహిళాదినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు వైసీపీ అధికారంలో మహిళలకు భద్రత కరువైందన్నారు.

రూ.2.5 లక్షల విలువైన గంజాయి స్వాధీనం

చిత్తూరు, మార్చి 8 ప్రభాతవార్త:

చిత్తూరు టూటౌన్ పోలీసులు శుక్రవారం 2.5 లక్షల విలువైన 6.5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. టూ టౌన్‌ఇన్‌స్పెక్టర్ ఉలసయ్య వివరాల మేరకు ఎస్పీ జాషువా ఆదేశాల మేరకు చిత్తూరు డిఎస్పీ రాజగోపాల్‌రెడ్డి, ఎస్‌బి డిఎస్పీ సుధాకర్‌రెడ్డిల పర్యవేక్షణలో గంజాయి విక్రయాలపై అందిన సమాచారం మేరకు శుక్రవారం తన ఆధ్వర్యంలో ఇందిరానగర్ ప్రాంతంలో దాడులు నిర్వహించగా అక్కడ గంజాయి విక్రస్తున్న చిత్తూరు తేనెబండకు చెందిన ఆరవింద్(23), చిత్తూరు సంతపేట చంద్రబోస్ వీధికి చెందిన ఎల్.రవితేజ(20) పోలీసులకు పట్టుబట్టారన్నారు. వీరి నుండి 2.5 లక్షల రూపాయల విలువైన 6.5 కేజీల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకొన్నారన్నారు. ఈ కేసులో చిత్తూరుకు చెందిన ఆటోరవి పరారీలో వున్నాడన్నారు. ఆరవింద్ వైజాగ్ నుండి అక్రమంగా గంజాయిని కొనుగోలు చేసి చిత్తూరుకు సరఫరా చేసి ఇక్కడి ప్రజలకు ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారని తేలిందన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

శివనామస్మరణతో మారుమోగిన ఆలయాలు...!

ప్రభాతవార్త నెట్‌వర్క్

భోళాశంకరుడు,ఆదిదేవుడు శివునికి మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఊరూ..వాడా ఏకమై భక్తులు భక్తితో పూజలు చేశారు. శివాలయాలన్నీ శివనామస్మరణతో మారుమోగాయి.

చౌడేపల్లిలో...

చౌడేపల్లి:మహాశివరాత్రిసందర్భంగామండలంలోని శైవాలయాలన్నీ భక్తులతో కళకళ లాడాయి. మృత్యుం జయేశ్వరస్వామి, పుదిపట్ల పంచలింగాలు, లద్దిగం నీలకంఠేశ్వరస్వామి, చారాల కాశీ విశ్వేస్వరాల యం,గోసలకురపల్లిశరభరాయస్వామి,కొత్తవీరపల్లియోగనందీశ్వ రాలయం, ఎ.కొత్తకోట చంద్రమౌళీశ్వ రాలయం, ఎర్రపల్లి నందీశ్వరాలయాల్లో విశేషాభిషే కాలు, పూజలు జరిగాయి. స్థానికమృత్యుంజ యేశ్వ రాలయంలో రాత్రంతా భక్తులు జాగా రణ వుండి స్వామివారికి జాముల అభిషేకాల్లో పాల్గొన్నారు. నందీశ్వరాలయం ఎర్రపల్లిలో జాతర జరిగింది.

సాంప్రదాయబద్ధంగా రుద్ర సహిత సహస్రనామ పూజ

కాగా స్థానిక కన్యకాపరమేశ్వరీ ఆలయంలో ఉమామహేశ్వర రుద్ర సహిత సహస్రనామ పూజను సంప్రదాయబద్ధంగానిర్వహించారు.లలితాఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వ ర్యంలోపూజలు జరిగాయి.ఉదయాన్నే మహిళలు ఆలయంలో హోమాలు, పూజలు చేసారు.

గంగాధర నెల్లూరులో...

గంగాధర నెల్లూరు: మండలంలోని శైవక్షేత్రాలైన సిద్దేశ్వర ఆలయం మల్లీశ్వరా లయం, కనుగొండేశ్వరాడయం,నందీశ్వరాలయం బాలాత్రిపురసుందరి సమేత గంగాధేశ్వరాల యాలు శివనామస్మరణతో మార్మోగాయి.ఈసందర్భంగా శివునికి ప్రత్యేక అభిషేకార్చనలు ప్రత్యేక అలంకరణలు, అన్నదానాలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

సదుంలో...

సదుం : మండల పరిధిలోని పలు శైవ క్షేత్రాలలో శుక్రవారం మహాశివరాత్రిని భక్తులు భక్తి శ్రద్ధలతోఆచరించారు. ఊటుపల్లె పంచాయతీ దేవళంబోడులోని శ్రీమల్లికార్జునస్వామి వారి ఆలయంలో, సదుంశ్రీమరకత లింగేశ్వరస్వామి వారి ఆలయం, జాంద్రపేటలోని శ్రీఅరుణాచలశివాలయం,నడిగడ్డ మల్లేశ్వరస్వామిఆలయం, చెరకువారిపల్లె కాశీవిశ్వనాథ శివాలయంలో, చీకలచేను శివకోనలోను ఉదయం నుంచి అభిషేకాలు నిర్వహించారు. సదుంలోని సుబ్రమణ్యస్వామి ఆలయ ఆవరణలో ఉన్న శ్రీమరకత లింగేశ్వరస్వామి వారికి సాయంత్రం వరకు భక్తుల చేత పాలాభిషేకం జరిపించారు.యర్రాతివారిపల్లె భాస్కరరెడ్డి కాలనీలోనిశ్రీకన్యమూలవినాయకస్వామిదేవస్థానంలోనాగదేవతలనుప్రతిష్ఠించారు. శివపార్వతుల కల్యాణం, దేవళంబోడులో శ్రీభ్రమరాంభ మల్లికార్జునస్వామివార్ల కల్యాణం అర్చ కులు కన్నుల పండువగానిర్వహించారు.కార్యక్రమాలలో ఊటుపల్లె సర్పంచి శ్రీనివాసు లురెడ్డి, దేవళంబోడు దేవస్థానం చైర్మెన్ అరవ వాసునాథరెడ్డి,శ్రీకన్యమూల మహాగణపతి ఆలయంలోరాజారెడ్డి, బోయకొండ ఆలయకమిటీ సభ్యుడు భాస్కరరెడ్డి, సోమల మార్కెట్ ఉపాధ్యక్షుడుశివారెడ్డి,నడిగడ్డడలోమండలఉపాధ్యక్షులు అమరావతి పుట్రాజు, సుబ్రమణ్యస్వామి ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి, మేస్త్రీ రెడ్డిప్ప, కబడ్డీ మల్‌రెడ్డి,మోహన్‌రెడ్డిపాల్గొన్నారు.శనివారంఅమ్మగారిపల్లెవద్దఉన్న సీతమ్మగుట్టపై తిరుణాల నిర్వహిస్తారు.

ఐరాల వీరభద్రునికి గణనాధుని పట్టు వస్త్రసాలు సమర్పణ

ఐరాల : ఐరాల మరంపల్లెమిట్ట శ్రీభద్రకాళిసమేత వీరభద్రస్వాములవారికి మహాశివరాత్రి సందర్భంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానం తరపున శుక్రవారం పట్టువస్త్రాలను సమర్పించారు ఆలయఏఈఓవిద్యాసాగర్‌రెడ్డి,అర్చకులు పట్టువస్త్రాలను సమ ర్పించారు.వారికి ధర్మకర్తధన చంద్రారెడ్డి,ఆలయ కమిటీ,అర్చకులు ఘనంగాస్వాగతం పలి కారు. అనంతరంవారు ఎంపీపీ చింతం మోహన్, ప్రముఖ పారిశ్రకామికవేత్త పూజారి మో హన్‌రెడ్డి, వైకాపానాయకులు సురేష్‌రెడ్డి,రాజేష్‌రెడ్డి తదితరులతో కలసి ప్రత్యేకపూజలు నిర్వహించారు.

భైరవవాహనంపై ఊరేగిన కాళభైరవుడు

తవణంపల్లె: తవణంపల్లెలో వెలసిన శ్రీకాళభైరేశ్వరస్వామిఆలయంలో శుక్రవారం మహా శివరాత్రి వేడుకలను ఘనంగానిర్వహించారు.ఆలయంలో అంకురార్పణ మొదలు రాత్రి మహాఅఖండకర్పూరహారతి తదితరకార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. 10అడు గుల ఎత్తైన ఏకవాయు శివ లింగానికి ప్రత్యేక అభిషేకాలను, పూజలను నిర్వహించారు. సాయంత్రం స్వామివారు తనకు అత్యంత ప్రీతిపాత్రమైన భైరవ వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు.

గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

ఎయిడ్స్ రోగులకు పౌష్టికాహారం పంపిణీ

గూడూరు, మార్చి 8, ప్రభాతవార్త రోటరీ క్లబ్ వెస్ట్ వారోత్సవాల్లో భాగంగా గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మయూరి శ్యామ్ యాదవ్, సిద్ధారెడ్డి, హరినాథ్ రెడ్డి సహకారంతో ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రముఖ ఆడిటర్ కంటిరామ్మోహన్ రావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో సనత్‌కుమార్ రెడ్డి,ధనుంజయ రెడ్డి,బలరాం రెడ్డి, డాక్టర్ రాజు, చంద్రహాస్, తదితరులు పాల్గొన్నారు.

శ్రామిక మహిళా నేతలకు ఘన సన్మానం

గూడూరు, మార్చి 8, ప్రభాతవార్త స్థానిక సిఐటియు కార్యాలయంలో శుక్రవారంఅంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రామిక మహిళా సంఘం కమిటి నాయకురాళ్ళకు ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు జిల్లా కార్యదర్శి బి. గోపినాథ్ ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నాయకులు చేతల మీదుగా శాలువాలు కప్పి, పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళా సంఘం అధ్యక్షురాలు బి. ప్రభావతి,కార్యదర్శి ఎం. సంపూర్ణమ్మ, కమిటీ సభ్య లు ఆర్. సుబ్బమ్మ, బి. పెంచలమ్మ, బి. పోలమ్మ, కె. పద్మమ్మ, డి. మణెమ్మ, పి. పెంచలమ్మ, మున్సిపల్ సంఘం గౌరవాధ్యక్షులు జోగి శివకుమార్, మున్సిపల్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బి. రమేష్, ధారా కోటేశ్వర రావు, సిఐటియు పట్టణ అధ్యక్షులు బివి రమణయ్య, కార్యదర్శి ఎస్. సురేష్, కెవిపిఎస్ నాయకులు అడపాల ప్రసాద్, పామంజి మణి, బి. చంద్రయ్య పాల్గొన్నారు.

వెంకటగిరి వైసీపీ పరిశీలకునిగా ధనంజయరెడ్డి

కోట, మార్చి 8 ప్రభాతవార వెంకటగిరి వైసీపీ పరిశీలకులుగా వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు కొడవలూరు ధనంజయరెడ్డిని పార్టీఅధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నియ మించడం పట్ల ఆ పార్టీ నాయకులు, చెందోడు గ్రామ సర్పంచ్ దేవారెడ్డి మాధవి, నాగూర్‌రెడ్డి,వేమారెడ్డిషనీల్‌రెడ్డి,గూడలి ఉపసర్పంచ్ పల్లిముల్లు విజయసా రథిరెడ్డి, మద్దాలి సర్పంచ్ వాణి, శివరామనాయుడు, చిట్టేడు సొసైటీ ఛైర్మన్ పుట్టా నారాయణ, వైసీపీ సీనియర్ నాయకులు చేవూరు నాగేశ్వరరావు, నేదురుమల్లి హరిశ్చంద్రారెడ్డిలు హర్షం వ్యక్తం చేశారు.

పేద గిరిజన మహిళలకు చీరలు పంపిణీ

సూళ్లూరుపేట, మార్చి 8 ప్రభాతవార్త

స్థానిక సాయినగర్‌లో ఉన్న గిరిజన మహిళలకు ఆశిత ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం చీరలు పంపిణీ చేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధా నోపాధ్యాయులు బాల చంద్రశేఖర్,విశ్రాంత ఉపాధ్యాయులు కుముదిని, జయశ్రీ,విజయకుమారి,ఉపాధ్యాయులుఉషా,విజయమ్మ,రుక్మిణి,అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేటలో మహిళా దినోత్సవం

సూళ్లూరుపేట, మార్చి 8 ప్రభాతవార్త అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వాసవీ వనితా క్లబ్ ఆధ్వ ర్యంలో స్థానిక సాయిబాబా మందిరంలో మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగానిర్వహించారు.శ్రీహరికోటలోపనిచేస్తున్నమెడికల్‌ఆఫీసర్‌డాక్టర్‌మోనాలిసానాయక్, ప్రభుత్వ బాలికల పాఠశాలలో పనిచేస్తున్న త్రిపురలను సన్మానించారు. అలాగే స్థానిక అభయ శంకర ఆలయం వద్ద మహాశివరాత్రిని పురస్కరించుకొని ప్రసాదాలను పంపిణీ చేశారు. వాసవీ వనతా క్లబ్‌కు చెందిన సునీత, నిర్మలకుమారి, సౌజన్య, అనూష, పద్మజ, కళావతి, శైలజ, జోత్స్న, సౌమ్యలు పాల్గొన్నారు.

కేంద్ర బలగాలచే ఫ్లాగ్ మార్చ్

సూళ్లూరుపేట, మార్చి 8 ప్రభాతవార్త ఎన్నికలను పురస్కరించుకొని భద్రత చర్యలలో భాగంగా కేంద్ర బలగాలతో శుక్రవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కోట రహీమ్‌రెడ్డి మాట్లాడుతూ ఏరియా డామినేషన్ కార్యక్రమంలో భాగంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామన్నారు.

పోణకా దేవసేనమ్మకి ఘన సన్మానం

గూడూరు, మార్చి 8, ప్రభాతవార్తస్థానిక రైల్వే స్టేషన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసే నమ్మను ఆదర్శమహిళగా గుర్తించి సమావేశంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో స్వేచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ మహిళలు అన్నీ రంగాల్లో రాణిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర రావు, యూనియన్ నాయకులు నాగరాజు, గోపి, డాక్టర్ శశి కుమార్, ఆర్‌పిఎఫ్ సిఐ నందులాల్, వైకాపా నాయకులు గోపాల్ యాదవ్, సురేష్ రెడ్డి, ముని, సాయి, తదితరులు పాల్గొన్నారు.

వాస్తవాలు తెలుసుకుని మాట్లాడండి : పాశం సునీల్

గూడూరు, మార్చి 8, ప్రభాతవార్త గూడూరు వైసిపి ఇన్చార్జి మేరిగ మురళీధర్ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని గూడూరు తెలుగుదేశం అభ్యర్థి సునీల్ కుమార్ హితవు పలికారు. పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తన రక్తంలోనే తెలుగుదేశం పార్టీ ఉందని పేర్కొన్నారు. ప్రత్యక్షంగా ప్రజలతో తన రాజకీయ ప్రస్థానం తెలుగుదేశంతో ప్రారంభమైందని తెలిపారు. అనుకోని కొన్ని సంఘటన కారణంగా తాను వైసిపిలోకి వెళ్ళానని అయితే అక్కడ దళితులకు ప్రాధాన్యత లేదని గుర్తించి తాను తిరిగి తెలుగుదేశం పార్టీలో చేరానన్నారు.

కూల్‌డ్రింక్ షాప్‌లో మద్యం బాటిళ్లు స్వాధీనం

గూడూరు, మార్చి 8, ప్రభాతవార్తగూడూరు రెండవపట్టణంలోని కోర్టు సెంటర్ వద్ద ఉన్న షేక్ నురుల్లా కూల్‌డ్రింక్ షాపులో 30 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని, దుకాణ యాజమానిని అరెస్టు చేసామని గూడూరు ఎస్ఈబి సిఐ రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈబిఎస్ఐ మోసెస్, సిబ్బంది కిరణ్ సింగ్, రమేష్, ఆనంద్ బాబు, రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శివరాత్రి వేడుకలు

బాలాయపల్లి, మార్చి 8, ప్రభాతవార్త మండలంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సుబ్రమణ్య గ్రామంలో కలిసి ఉన్న షణ్ముఖ సుబ్రమణ్యేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాలు, హోమంలలో భక్తులు పాల్గొన్నారు.

సిఎం సభకు భారీగా జన సమీకరణ

వెంకటగిరి టౌన్, మార్చి 8, ప్రభాతవార్త ఈ నెల 10న మేదరమెట్లలో జరిగే సిఎం జగన్మోహన్ రెడ్డి సిద్ధం సభకు నియోజకవర్గం నుండి భారీగా జన సమీకరణ చేయాలని వైసిపి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఎన్టీఆర్ భవనంలో వైసిపి నాయ కులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్ధం బహిరంగ సభకు గూడూరు డివిజన్ నుండి జన సమీకరణ చేస్తున్నట్లు తెలిపారు.సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ దొంతు శారద, మున్సిపల్ వైస్ చైర్మన్ బాలయ్య, టౌన్ క్లబ్ అధ్యక్షులు లక్కమనేని కోటేశ్వర రావు, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నక్క వెంకటేశ్వర్ రావు, వైసిపి జిల్లా కార్యదర్శి హరికృష్ణ, కౌన్సిలర్లు పూజారి లక్ష్మి, షహిదా, ధనియాల రాధా, కళ్యాణి, ఎంఏ నారాయణ, నాయకులు మురళీకృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి నిధులిప్పించండి

మాజీ ఉపరాష్ట్రపతిని కోరిన బిజేపి నేత ఎస్ఎస్ఆర్ నాయుడు

వెంకటగిరి టౌన్, మార్చి 8, ప్రభాతవార్త నియోజకవర్గ అభివృద్ధికి కేంద్రంనిధులు ఇప్పించాలని మాజీ ఉపరాష్ట్రపతి ముప్ప వరపు వెంకయ్య నాయుడుకి బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ఎస్ఆర్ నాయుడు వినతిపత్రం అందజేసారు. సోమశిల స్వర్ణముఖి కాలువ వసులకు విధులు ఇవ్వాలని కోరారు. వినతి పత్రాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపుతానని ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంట నియోజకవర్గ నాయకులు యాగేశ్వర్ నాయుడు తదితరులు ఉన్నారు.

వైకాపా నేతకు

శివయ్యను దర్శించుకున్న బొజ్జలబృందమ్మ

శ్రీకాళహస్తి, మార్చి 8 ప్రభాతవార్త

తొట్టంబేడు పాతూరులో వెలసిన శివయ్యను బొజ్జల బృందమ్మ శుక్రవారం దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆమెకు మండల పార్టీ అధ్యక్షుడు గాలి మురళీనాయుడు ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ దశరధాచారి, మునిరాజ నాయుడు, డాక్టర్ ఉమేష్‌రావు, నెమ ళ్ళూరుబుజ్జి, మునిరాజయాదవ్, మిన్నల్‌రవి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు సుబ్బయ్యలతో పాటు బాలసుబ్ర మణ్యం, భాస్కర్, వెంకటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు. కాగా మహిళా దినోత్సవం సందర్భంగా బొజ్జలబృందమ్మను దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపికను అందించారు. కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

శ్రీకాళహస్తి, మార్చి 8 ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి తెలుగుదేశం కార్యాల యంలో బొజ్జలరిషితారెడ్డి మహిళల సమక్షంలో కేక్‌కట్‌చేసి పలువురు మహిళలకు పంచిపెట్టారు. అనంతరం రిషితారెడ్డిని పూలమాల, దుశ్శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్రమహిళానాయకురాలురేణుకాదేవి, తొట్టంబేడుమహిళాఅధ్యక్షురాలు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో భారీ చేరికలు

తొట్టంబేడు, మార్చి 8 ప్రభాతవార్త

తొట్టంబేడు మండలంలోని చిట్టత్తూరు పంచాయతీకి చెందిన సీనియర్ నాయకులు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జలలవెంకటసుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ వైసిపి నాయకులు పార్టీతీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారిలో చిల్లకూరు చెంగారెడ్డి,వార్డు సభ్యుడు మందాసుబ్రమణ్యం, కొప్పాలగురు నాథంలు టిడిపిలో చేరారు.వీరికి సుధీర్‌రెడ్డి పార్టీ కండువాకప్పి స్వాగతించారు.కార్యక్రమంలో మునిరాజనాయుడు, వెంకటాచలం, ప్రతాప్, బాలాజీ, బాబురెడ్డి, వెంకటయ్య,మణి,సురేష్,వేణురెడ్డి,చిట్టత్తూరుసుబ్రమణ్యం, రామచంద్రయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

బిసి డిక్లరేషన్‌తో మారబోతున్న బిసిల దశ,దిశ

-నెమళ్ళూరుసుబ్రమణ్యం

శ్రీకాళహస్తి, మార్చి 8 ప్రభాతవార్త

బిసి డిక్లరేషన్‌తో బిసిల దిశ, దెశ మారబోతోందని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరుసుబ్రమణ్యం(బుజ్జి) ఓ ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసీల డిఎన్ లోనే టిడిపి ఉందని రుణం తీర్చుకునేందుకు బిసి డిక్లరేషన్ ప్రకటించడం హర్షణీయమన్నారు.

ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్‌చే అన్నదానం

శ్రీకాళహస్తి, మార్చి 8 ప్రభాతవార్త

పట్టణ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్‌చే శివరాత్రి పర్వదినం సందర్భంగా స్థానిక పెండ్లిమండపం వద్ద భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో పట్టణన ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూధనరెడ్డి,మాజీఅధ్యక్షుడు చిలకారంగయ్య, కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్, ట్రెజరర్ విద్యాసాగర్,డిల్లీబాబు,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

వేతనం కోసం అక్సోరా కార్మికుల ధర్నా

తొట్టంబేడు, మార్చి 8 ప్రభాతవార్త

మండలంలోని రౌతుసూరమాల సమీపంలోని శాస్త్రి గిరిజన కాలనీ ముందు ఉన్న అక్సోరా పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎదుట ధర్నా నిర్వహించారు. అయినా పరిశ్రమ నిర్వాహకులు స్పందించకపోవడంతో ఉద్యోగులు తొట్టంబేడు పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదుచేశారు. ఈసందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ అక్సోరా పరిశ్రమలో 43మందిపని చేస్తున్నామని పరిశ్రమ నిర్వాహకులు తమకు మూడు మాసాలుగా వేతనం చెల్లించడం లేదన్నారు. తమకు న్యాయం చేయాలంటూ పోలీసులకు పిర్యాదు చేయనున్నట్లు కార్మికులు తెలిపారు.

మహాశివరాత్రి వేడుకలలో "ఎంఎల్‌ఏ చెవిరెడ్డి"

ముక్కోటి ఆలయంలో పోటెత్తిన భక్తజనం

చంద్రగిరి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:

ఎంఎల్‌ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దంపతులు శుక్రవారం మండలంలోని పలు శైవక్షేత్రాలను సందర్శించారు. మహాశివరాత్రిని పురస్కరించుకుని ముక్కోటి అగస్త్యేశ్వర స్వామి, శానంబట్ల శివగిరి వద్ద గల శివాలయం, నాగాలమ్మ, శేషా చల లింగేశ్వర స్వామి, శ్రీ శ్యామలా సమేత మల్లికార్జున స్వామి (పుట్టాలమ్మ) ఆలయాలలో ముక్కంటీశ్వరుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సారెను సమర్పించారు.

=భక్తులతో పోటెత్తిన "ముక్కోటి" "పుట్టాలమ్మ" ఆలయాలు

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం చంద్రగిరి మండ లంలోని శైవక్షేత్రాలు భక్తులతో పోటెత్తాయి. తొండవాడ స్వర్ణముఖీ నదీతీరాన వెలసియున్న శ్రీ అగస్త్యేశ్వర సా్వమి ఆలయం, చంద్రగిరిలోని పుట్టాలమ్మ ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేశారు. పుట్టాలమ్మ ఆలయంలో స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు శివకుమార్ శర్మ వేకువజామున శ్రీ మల్లేశ్వర స్వామి వారికి రుద్రాభిషేకం, విశేష అలంకరణ, సర్వదర్శనం అనుమతించారు. ముక్కోటి ఆలయ ధర్మకర్త మొగిలి రఘురామిరెడ్డి భక్తుల సౌకర్యాలను పర్యవేక్షించారు.

శివ భక్తులకు "చేగు లక్ష్మీనారాయణ" అన్నదానం

చంద్రగిరి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అధినేత చేగు ప్రశాంత్ గుప్తా తన తండ్రి, వ్యాపారవేత్త చేగు లక్ష్మీనారాయణ చేతుల మీదుగా శివభక్తులకు శుక్రవారం అన్నదానం జరిపించారు. మండల పరిధిలోని ఐతేపల్లి సమీపంలోని వాయులింగేశ్వర స్వామి వారి ఆలయంలో సంప్రదా యాన్ని అనుసరించి మహాశివరాత్రి రోజున చేగు లక్ష్మీనారాయణ గుప్తా, ఎంపిటిసి బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి ఆధ్వర్యంలో టీమ్ చేగు సభ్యులు భక్తులకు భోజనాలు వడ్డించారు.ఈ టీమ్ చేగు సభ్యులు ఆది, జనార్ధన్, గురుమూర్తి రెడ్డి, విష్ణు, వినోద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు

రామచంద్రాపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:

మహాశివరాత్రిని పురస్కరించుకుని శుక్రవారం శివాలయాలు శివనామ స్మరణలతో మారుమోగాయి. ఎంఎల్‌ఏ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి రేకలచేను, బుగ్గ మల్లేశ్వర స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ క్రమంలోనే తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి బ్రహ్మర్షి శ్రీ గురువానందగురూజీ ఆశ్రమంలో జరు గుతున్న శివరాత్రి ఉత్సవాలలో పాల్గొన్నారు. అదేవిధంగా గంగిరెడ్డిపల్లి, రాయలచెరువు కట్టక్రింద వెలసియున్న శ్రీ భవానీ జలకంఠేశ్వర స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు.ఈ ఉత్సవాలలో ఎంపిపి ఏ.వి.బ్రహ్మానందరెడ్డి, జడ్పీటిసి ఢిల్లీరాణి భానుకుమార్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపిపి దామోదర్ రెడ్డి, వైసిపి నాయకులు బోడ్రెడ్డి నిరంజన్ రెడ్డి, తాతిరెడ్డి వెంకటరెడ్డి, యశ్వంత్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శేషాద్రి, తదితరులు పాల్గొన్నారు.

శివనామస్మరణతో మారు మోగిన శివాలయాలు

ఏర్పేడు, మార్చి8, ప్రభాతవార్త;

గుడిమల్లం పరశురామేశ్వరాలయం, పాపానాయుడుపేటలోని శ్రీభ్రమ రాంభా మల్లిఖార్జున స్వామి వారి ఆలయం, రావిళ్లవారికండ్రిగ సమీపంలోని ఎరుకలింగేశ్వర ఆలయం, ముసలిపేడు సమీపంలోని బత్తెనయ్య కోనలోని భక్తకంఠేశ్వర స్వామి ఆలయం, నాగంపల్లి సమీపంలో శేషాద్రి పర్వతం పై వెలసిన మహానంధీశ్వరాలయం, చిందేపల్లి సిద్దేశ్వరాలయం, ఏర్పేడులోని వర సిద్ది వినాయకస్వామి, కాశీవిశ్వేరస్వామి దేవాలయాల్లో శుక్రవారం మహాశి వరాత్రి పర్వ దినం సందర్భంగా శివాలయాలు భక్తుల శివనామస్మరణతో మారు మ్రోగాయి.కందాడ శివాలయంలోనాగసర్పం పిల్లలు ఆనంద పరవశ్యా నికి గురి చేశాయి. నాగుపాము పిల్లలు శివుని ఆలయంలో మహాశివరాత్రి పర్వ దినం సంచరిస్తుండడం భక్తులను ఆశ్చర్యానికి గురి చేసింది. ఈసందర్భంగా భక్తులు ఈ దృశ్యాలను తమ కెమెరాలలో బంధించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ దృశ్యాలను తిలకించడానికి భక్తులు భారీగా తరలి వచ్చారు.

మహాశివరాత్రి వేడుకల్లో డాక్టర్ హెలెన్

సత్యవేడు, మార్చి8, ప్రభాతవార్త:

మదనంబేడులో భక్తులకొంగు బంగారమై వెలసిఉన్న శ్రీమరగదాంభిక రామ లింగేశ్వరసాస్వామి ఆలయం లో శుక్రువారం మహాశివరాత్రి ఉత్సవ వేడుకలు వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. తెలుగుదేశం సత్యవేడు ఇన్‌ఛార్జ్ డాక్టర్ హెలెన్, బిజేపి మండలఅధ్యక్షుడు మునిప్రతాప్ శివరాత్రి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో వెంకటేశ్వర్లు, తులసి, సంతోష్, బిజేపి నాయకుడు వెంకటేశ్వర్లురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏకపాదమూర్తి సేవలో మంత్రి రోజా

నగరి, మార్చి 8 ప్రభాతవార్త:

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మున్సిపల్ పరిధి కీళపట్టు చంద్ర మౌళీశ్వర ఆలయంలో వినూత్నంగా 9 అడుగుల ఎత్తులో నిర్మించిన ఏకపాదమూర్తిని అఘోరీల మధ్య తపస్సు చేసే మహాశివుని శుక్రవారం మంత్రి రోజా దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు ఆమెకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయనిర్వాహకులు జలగండా సుబ్రహ్మణ్యం,ఆదిశక్తి యేదేంద్ర స్వామి దేవియమ్మ మంత్రికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో స్థానిక నాయ కులు చంద్రారెడ్డి, యాకోబు, ఇంద్రారెడ్డి, బాలన్, మురుగ, ఆనందకుమార్, కృష్ణమూర్తి, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రతి మహిళ విద్యావంతులు కావాలి

కేవీబీ పురం, మార్చి 8 ప్రభాతవార్త: స్థానిక వైసీపీ కార్యాలయంలో శుక్రవారం మండల కన్వీనర్ ఏపీ స్టేట్ అకాడమి డైరెక్టర్‌గవర్ల కృష్ణయ్య అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంద ర్భంగా కేక్‌కట్ చేసి మహిళలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల జిల్లా అధ్యక్షురాలు బుర్ర మాధవిరెడ్డితో పాటుసంఘమిత్రశ్రావణి మణి, జగదీష్, సర్పంచ్ గిరి, ఎంపీటీసీ అయ్యప్పరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

-జ్యోతిర్లింగ ఆలయంలో ప్రత్యేక పూజలు

తిరుపతి,మార్చి 8ప్రభాతవార్త:

పరమశివుడి ఆశీస్సులతో ప్రజలందరికీ శుబాలు కలగాలని రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి ప్రత్యేక పూజలుచేశారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం వెదళ్ళచెరువులోని జ్యోతిర్లింగేశ్వరస్వామి ఆలయంలో విశేష అభిషేకాదులు నిర్వహించారు. .ఈ కార్యక్రమంలో ఆలయధర్మకర్తలు కృష్ణయ్యస్వామి, చంద్రశేఖరస్వామి, సూరా రఘురామారెడ్డి, కొండె చెంగారెడ్డి, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి పాల్గొన్నారు.

పార్టీని గెలిపించుకుందాం

-సత్యవేడులో బిజెపి కార్యాలయం ప్రారంభం

తిరుపతి,మార్చి 8ప్రభాతవార్త:

తిరుపతి పార్లమెంట్ పరిధిలో సత్యవేడు నియోజకవర్గంలో బిజెపి కార్యాలయం ప్రారంభమైంది. రాష్ట్రకార్యదర్శి మునిసుబ్రమణ్యం స్థానిక నాయ కులతో కలసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. నెల్లూరులో నేడు జరిగే సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

శ్రీ శక్తి చాముండేశ్వరి దేవి ఆలయంలో 'మహా శివరాత్రి' ఉత్సవాలు

తిరుపతిరూరల్, మార్చి8 ప్రభాతవార్త:

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ శక్తి చాముండేశ్వరి దేవి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బిరుదాల భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ భ్రమరాంభిక మల్లిఖార్జున ఆలయంలో మహాశివరాత్రి శోభ

తిరుపతిరూరల్, మార్చి8 ప్రభాతవార్త:

లక్ష్మీశ్రీనివాస నగర్ టిటిడి కాలనీలో వెలసిన శ్రీ భ్రమరాంభిక మల్లిఖార్జున దేవాలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకుని ఆలయంలో పంచామృత అభిషేకం,రుద్రాభిషేకంనిర్వహించారు. శివరాత్రిని పురస్కరించుకుని మధ్యా హ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మ కర్త ఎ.చెంగారెడ్డి, ఎ.ఉమాపతిరెడ్డి, రామలింగాచారి, సెలవురాజు పిల్లి, ఆలయ మేనేజర్‌లీలాప్రకాష్, బాలయ్య, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

శివనామ స్మరణతో మారుమ్రోగిన శివాలయాలు

– కుటుంబ సమేతంగా పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి

తిరుపతిరూరల్, మార్చి8 ప్రభాతవార్త: మహాశివరాత్రి పర్వదినాని పురస్కరించుకుని శైవ క్షేత్రాలన్ని శివ నామ స్మరణతో మారుమోగాయి. శివరాత్రి రోజున శివలింగాలకు ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకాలు నిర్వహించారు. మహాశివరాత్రిన పురస్కరించుకుని తిరుపతి రూరల్లో ఉన్న శివాలయాలకు శుక్రవారం ఎమ్మెల్యే చెవిరెడ్డి కుటుంబ సమే తంగా సారే అందించారు. తుడ చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పైడిపల్లిలో కొలువుదీరిన లింగేశ్వర స్వామి ఆలయానికి, సి.గొల్లపల్లిలో వెలసిన శ్రీ ప్రసన్న పార్వతి సమేత శ్రీ నీలకంఠేశ్వర స్వామికి, మల్లంగుంట శ్రీరామ నందీశ్వర స్వామికి, చిగురువాడ స్వర్ణముఖి శివాలయం, దుర్గసముద్రంలో వెలసిన స్వయం భూ నాగలింగేశ్వర స్వామికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప మండలా ధ్యక్షుడు విడుదల మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విరాళాలు

శ్రీకాళహస్తి,మార్చి 8 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి సందర్భంగా భక్తులు విశేషంగా విరా ళాలు అందించారు.మన్యం జిల్లా మామిడిపల్లికి చెందిన కుటుంబం ఎం.పద్మలత,విజయ్‌కుమార్ ఇఎఎస్‌వి నాగేశ్వరరావుకు రూ.1,01,121ల చెక్కును విరాళంగా అందించారు.కట్టంబేడు మండలం ఉపాధ్యాయనగర్‌కు చెందిన భక్తులు శ్రీనివవాసులు వారి కుటుంబసభ్యులు రూ.లక్షలను విరాళంగా అందించారు.

పారిశుధ్యంపై ప్రత్యేక నిఘా

శ్రీకాళహస్తి, మార్చి 8 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వర మహాశివరాత్రి బ్రహ్మోత్స వాల్లో భక్తులు వేలాదిగా విచ్చేస్తుంటారని, దీనికోసంపారిశుధ్యంపై ప్రత్యేక నిఘా వుంచినట్లు మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం మహాశివ రాత్రిని పురస్కరించుకొని మున్సిపల్ కమిషనర్ ఎం. రమేష్‌బాబు క్షేత్రస్థాయి లో పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు పారిశుధ్యంను పర్యవేక్షించారు. శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు,బాలకృష్ణల రేయింబవళ్ళు పర్యవేక్షించారు. మేస్త్రీలు శ్రీకాంత్, హేమచంద్ర,అనిల్, ఉదయ్‌లు కార్మికులను పనులు చేయించటానికి కృషి చేసారు.

పుణ్యాలు దండుకునే మాసం వస్తుంది:

శ్రీకాళహస్తి,మార్చి 8 ప్రభాతవార్త

అల్లాహ్‌ను మెప్పించి,ఆయన ఆదేశాలను ఆచరిస్తూ పుణ్యాలను దండుకునే రంజాన్ మాసం వస్తుందని అందుకు ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్ పిలుపు నిచ్చారు.శుక్రవారం జామియా మస్‌జిద్‌లో ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఆయన హితవు చెబుతూ రంజాన్ మాసం మరో నాలుగు రోజుల్లో ప్రారంభంకానుందన్నారు.ఈ సందర్భంగా అల్లాహ్ అదేశా లను తప్పని సరిగా ఆచరిస్తూ పుణ్యాలను దండుకోవాలన్నారు.

భక్తులకు వైద్యసేవలు అందించిన వైద్యులు

శ్రీకాళహస్తి, మార్చి 8 ప్రభాతవార్త

తిరుపతి డిఎంహెచ్‌ఓ డాక్టర్ శ్రీహరి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రి వైద్యుడు సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సతీష్, సిబ్బంది ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి వాయులింగేశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో లోపల నాలుగు చోట్ల మరియు ధూర్జటికళాప్రాంగణం వద్ద కలిపి మొత్తం ఐదు ప్రాంతాల్లో ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేశారు. వైద్యులు తమ సిబ్బందితో కలిపి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వైద్యఆరోగ్య సేవలు అందిస్తారని తెలిపారు.

భక్తులకు విరివిగా అన్నదానాలు

శ్రీకాళహస్తి, మార్చి 8 ప్రభాతవార్త

యంగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాల నుంచి పలురకాల సేవా కార్యక్రమాలు శ్రీకాళహస్తి మరియు చుట్టుపక్కల మండలా ల్లోని వివిధ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈనేపథ్యంలో శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా సన్నిధివీధిలోని యంగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలోసుమారు 5వేలమంది భక్తులకు పంపిణీచేశారు. ఈసందర్భంగా సంస్థ అధ్యక్షుడు హేమకుమార్ మాట్లాడుతూ మహాశివరాత్రికి భక్తులకు, స్థానికులకు అన్నదానం నిర్వహించడం తమకు ముక్కంటి అనుగ్రహమే అన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు సాయికిరణ్, షరీఫ్, ముఖేష్, శ్రీనివాసులు, నారాయణ, సురేష్, ప్రదీప్‌కుమార్, మున స్వామి, శివ తదితరులు పాల్గొన్నారు.

జంగమసంక్షేమ సంఘ సారధ్యంలో అన్నదానం

శ్రీకాళహస్తి, మార్చి 8 ప్రభాతవార్త

స్థానిక జంగమసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బజారువీధిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 3వేలమందికిపైగా అన్నదాన కార్యక్ర మాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జంగమసంక్షేమ సంఘ గౌరవాధ్యక్షులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తిరుపతి డివిజన్

సంస్కృతీ సంప్రదాయాలకు మహిళలే ఆదర్శం

డాక్టర్ కె.హరినాధ రెడ్డి

చంద్రగిరి, మార్చి 8 ప్రభాతవార్త:

భారతీయ సంస్కృతీ సంప్రదాయాలకు మహిళలే ఆదర్శమని మన సంస్కృతీ సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్‌కె.హరినాధరెడ్డి అన్నారు.ట్రస్ట్ ద్వితీయ వార్షికోత్సవం,అంతర్జాతీమహిళా దినోత్సవాన్ని పురస్కరించుకునిశుక్రవారంచంద్రగిరి పంచాయతీలో 50 మంది మహిళా కార్మికులకు,కార్యాలయ సిబ్బందికి, ఉద్యోగులకు చీరలుపంపిణీ చేశారు. అనంతరంపంచాయతీ సర్పంచ్ ముద్దికుప్పం రూపరామమూర్తిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈఓ మహేశ్వరయ్య,కడవేటివెంకటముని యాదవ్,సుబ్రమణ్యం యాదవ్, నరేష్‌కు మార్ నాయుడు, దొరస్వామి, తదితరులు పాల్గొన్నారు

జానపద కళాకారులకు గుర్తింపు కార్డుల పంపిణి

ఏర్పేడు, మార్చి8, ప్రభాతవార్త; పాపానాయుడుపేట లో శివరాత్రి సందర్భంగా శివాలయం ఎదుట పాండు రంగ కోలాట భజన బృందం ఆర్‌వీ కండ్రిగ గ్రామం జానకి రామయ్య, గురువు ధర్మయ్య, గణేష్‌వాయిద్య బృందం వారి ఆధ్వర్యంలో ప్రదర్శనం నిర్వ హించారు, ఈసందర్భంగా సిఐటియు కార్యదర్శి షేక్ కరీముల్లా మాట్లాడుతూ జానపద కళలవల్ల ఐక్యతతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలి పారు. సంఘం ఆధ్వర్యంలో గుర్తింపు కార్డులను పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో రాంబాబు, రంగయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన డ్వామా పిడి

ఏర్పేడు, మార్చి8,ప్రభాతవార్త:మండలంలోని మర్రిమందలో జరుగుతున్న వర్మ్యాలేషన్ పాండ్ పనులను శుక్రవారం డ్వామా పిడి సివి శ్రీనివాస ప్రసాద్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 28 కుటుంబాల వారు 100 రోజుల పనిదినాలను పూర్తి చేశారన్నారు. అధనపుధికారి అవిలాల దేవరి, సీడిసియల్ ఆర్సి చంశ్రేఖర్‌రాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు లక్ష్మయ్య, కేశవులమ్మ కూలీలు పాల్గొన్నారు.

పోలీసులతో కలిసి కేంద్రబలగాలు కవాతు

సత్యవేడు, మార్చి8, ప్రభాతవార్త:

సత్యవేడు లో శుక్రువారం పుత్తూరు డిఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీ సులతో కలిసి కేంద్ర భద్రతా బలగాల కవాతు నిర్వహించారు. రానున్న ఎన్ని కల్లో ఓటర్లు తమ ఓటుహక్కు నిర్భయంగా వినియోగించుకునేందుకు వారిలో భద్రతా బావాన్ని నింపేలా పట్టణ పురవీధుల్లో ఈ కవాతు సాగింది. ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల్లో భద్రతాపరమైన ధైర్యం నింపేందుకే పోలీస్ కవాతు నిర్వహించామని అన్నారు. ఈకార్యక్రమం లో సిఐ దివాకర్‌రెడ్డి, ఎస్ఐ వీరాంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ మునిరాజ, పోలీస్ సిబ్బంది మణికంఠ, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో గొప్పవారు - జూలియన్‌రాజు

రేణిగుంట, మార్చి 8 ప్రభాతవార్త: ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని ఆషా స్వచ్ఛంద సేవా సంస్థఅధ్యక్షుడుజూనియన్ రాజు అన్నారు. రేణిగుంట పట్టణ ంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహి ళా దినోత్సవ వేడుకలు మహిళా ఓదార్పు సంఘంఆధ్వర్యంలో నిర్వహించారు. మండల పరిధిలోని మహిళా సంఘం నాయకురాలు పూమణి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షురాలు తేజవతి, టీడీపీ నాయకులు భాస్కర్‌యాదవ్, మహిళా సంఘం నాయకురాలు దివ్య, లక్ష్మి, మహిళా సంఘం సలహాదారు బీడీ బాలాజీ, నరసింహులు, అజ్జమ్మ, సుశీలమ్మ, హేమ, సుభద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మధుసూదన్‌రెడ్డి మాట తప్పడు - పవిత్రరెడ్డి

రేణిగుంట, మార్చి 8 ప్రభాతవార్త:

ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి మాట ఇస్తే తప్పడని వైసీపీ రేణిగుంట మండల ఇన్‌చార్జి పవిత్రరెడ్డి అన్నారు.అత్తూరు పంచాయతీ అమ్మవారు పట్టెడ గ్రామానికి 25 లక్షల రూపాయలతోనిర్మించిన రోడ్డును శుక్రవారం పవిత్రరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ ప్రసాద్‌రెడ్డి, హరి యాదవ్, సునీల్‌యాదవ్, చిట్టి యాదవ్, వెంకటముని, సతీష్, లక్ష్మిపతి, సురేష్, శ్రీరాములు, ప్రేమకుమార్, మల్లికార్జున్, అనిల్, ముని సుబ్బులు,మునిజగదీష్, పవన్‌కుమార్, లోకేష్, ప్రసాద్, సుబ్రహ్మణ్యం, ఉమాశంకర్, దయాకర్‌రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి భక్తుల సేవలో పుత్తూరు స్కౌట్ విద్యార్థులు

పుత్తూరురూరల్, మార్చి 8 ప్రభాతవార్త:

కైలాసకోనలో పుత్తూరు నుంచి 30 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు భక్త

మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా నేడు..

7వ రోజు 09.03.2024 బ్రహ్మరాత్రి

ఆరవ తిరునాళ్లు- రథోత్సవం

మాఘ బహుళ చతుర్దశి శనివారం
ఉదయం 11.00 గం.లకు రథోత్సవం ప్రారంభం
ఉభయదాతలు.. శ్రీ గాజుల సత్యనారాయణ ,శ్రీమతి గాజుల సరస్వతమ్మ, జయరామరావువీధి, శ్రీకాళహస్తి.
రాత్రిః8గం.లకు- తెప్పోత్సవం.
ఉభయదాతలు..
1. కీ.శే. కె.రామచంద్రారెడ్డి , మాదవమాల గ్రామం
2. కీ.శే. జూలుగంటి రాజేశ్వరమ్మ, జ్ఞాపకార్థం
శ్రీ జూలుగంటి సత్యనారాయణశెట్టి మరియు
శ్రీ మురళీ మోహన్‌గుప్తా మరియు
శ్రీ చంద్రశేఖర్, శ్రీ మురళీ జ్యువలరీ మార్టు,శ్రీకాళహస్తి.

వాహనాల ముందు కళాకారుల నృత్య ప్రదర్శనలు - శ్రీకాళహస్తీశ్వరాలయంలో పూల అలంకరణలు

స్వామి అమ్మవార్ల ముందు శాసనసభ్యుడు బియ్యపు కుటుంబ సభ్యులు

ధూర్జటి కళా ప్రాంగణంలో నేడు : 09.03.2024

శనివారం స్వామి అమ్మవార్ల రథోత్సవం

మ.2గం.నుంచి- సి.సుబ్రమణ్యం, శ్రీకాళహస్తి వారిచే భక్తిరంజని, సా.3గం.నుంచి- చింతపట్ల సాయిబాబా, వెంకటగిరి వారిచే ప్రవచనం, సా.4గం.నుంచి-శివజ్ఞ, శివానీనృత్యలయం, శ్రీకాళహస్తి అరుణ వారి బృందంచే నృత్య ప్రదర్శన, సా.5గం.నుంచి- నృత్యతీ స్కూల్ ఆఫ్ ప్రోమింగ్ ఆర్ట్స్, బెంగుళూరు, స్మృతి వారియర్ బృందం వారిచే నృత్య ప్రదర్శన, సా.6గం.నుంచి- శ్రీ శ్రావణ్, చెన్నై వారిచే భక్తిరంజని, రా.7గం.నుంచి-రేష్మమీనన్, కేరళ వారిచే మోహిని అట్టం నృత్య ప్రదర్శన, రా.8గం.నుంచి-కళ్యాణికూచిపూడి ఆర్ట్స్ అకాడమీ, గుంటూరు వారిచే నృత్య ప్రదర్శన, రా.9గం.నుంచి-శ్రీనృత్యాలయ కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ, అనంతపురం డి.రాధిక బృందంచే నృత్య ప్రదర్శన, రా.10గం.లకు-ఐ.కన్నమ్మ, శ్రీకాళహస్తి వారిచే నృత్య ప్రదర్శన, రా.11గం.లకు-శ్రీవిశ్వకామాక్షి కళానిలయం, నీరజవిశ్వనాథ్, చెన్నై వారిచే నృత్య ప్రదర్శన రా.12గం.లకు-శ్రీసుబ్బరాజుకళాపరిషత్, తిరుపతి వారిచే పార్వతీ పరిణయం నాటకం, ప్రత్యేకం సా.6గం. తెప్పోత్సవ సందర్భంగా నారద పుష్కరిణి వద్ద శ్రీ కాశీభట్ల భాస్కరశర్మ ఆచార్య కడప వారిచే దక్షయజ్ఞం ప్రవచనం

జన జాగరణకు ప్రత్యేక ఏర్పాట్లు

శ్రీకాళహస్తి,మార్చి 7 ప్రభాతవార్త : మహాశివరాత్రిపర్వదినాన శివయ్యసన్నిధిలో నిద్ర చేస్తే మంచిదని చెబుతారు. శివరాత్రి పర్వదినాన పగలంతా స్వామి ధ్యానంలో ఉంటూ రాత్రి శివయ్య సన్నిధిలో నిద్ర చేసి వేకువ జామున భోళాశంకరుని దర్శించుకుంటే మోక్షానికి మార్గమంటారు. ఈ ఏడాది 'జన జాగరణకు' పాలక మండలి విస్తృత ఏర్పాట్లు చేసారు. చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చొరవతో బిక్షాలగాలిగోపురం సమీపంలో ప్రత్యేక షెడ్డును ఏర్పాటు చేసారు. సమీపంలోనే సాంస్కృతిక వేదికను ఏర్పాటు చేసారు. దాంతో జాగరణకు మంచి అవకాశం లభించింది. ముఖ్యంగా నాల్గవ గేటు పక్కన వేలాది మంది నిద్రించేందుకు, అలాగే బిక్షాల గాలిగోపురం పక్కన కూడా వేలాది మంది నిద్రించుటకు చక్కటి ఏర్పాట్లు చేసారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు, కోలాటాల భజనలు

శ్రీకాళహస్తిరూరల్, మార్చి 8 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాల్లో భాగంగా ధూర్జటి కళాప్రాంగణంలో నిర్వ హిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకుంటున్నాయి. ఉదయం 8నుంచి రాత్రి 12గంటలవరకు కార్యక్రమాలు కొనసాగాయి. ఉదయం హర్షితసూర్య కుమార్ భరతనాట్య నృత్యప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. కాగా శ్రీకాళ హస్తికి చెందిన రసజ్ఞ నృత్య ప్రదర్శన, యం.యస్.ఆషా వారిచే నృత్యప్ర దర్శన, శ్రీలక్ష్మి కూచిపూడి నృత్యకళాకేంద్రం తెనాలికి చెందిన ఎ.వెంకట లక్ష్మి నృత్య ప్రదర్శన, ప్రముఖ సినీ నిర్మాత టిజి.విశ్వప్రసాద్ హైదరాబాదు మరియు శశిధర్ సౌజన్యంతో సినీగాయకులచే భక్తి సంగీత విభావరిలతో పాటు నాటక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

మొగిలిలో... శివోం.... శివోం!

- భక్తులతో క్రిక్కిరిసిన మొగిలీశ్వరాలయం

బంగారుపాళ్యం, మార్చి 8 ప్రభాతవార్త: స్వయంభూ శ్రీ మొగలీశ్వర స్వామిని శుక్రవారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయంకు అధిక సంఖ్యలో భక్తులు విచ్చేశారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ వంశ పారంపర్య ధర్మకర్త ఎంబి విజయ్‌కుమార్, ఇఓ మునిరాజులు తగు ఏర్పాట్లు చేశారు. స్వామి వారిని మండల పరిధిలోని గ్రామస్తులతో పాటు తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల భక్తులతో పాటు పలమనేరు పరిసర ప్రాంతాల నుండి భక్తులు విచ్చేశారు. స్వామి వారి మహాశిరాత్రి ఉత్సవాలకు కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం నుండి ఎఇఓ విద్యాసాగర్ పట్టు వస్త్రాలను సమర్పించారు. పలమనేరు ఆర్టీసీ డిపో ప్రత్యేక బస్సులను భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసింది. స్వామి వారిని ఎపిపి లోకనాథరెడ్డి, చిత్తూరు అసెంబ్లీ తెలుగుదేశం అభ్యర్థి గురజాల జగన్మోహన్‌నాయుడు, మాజీ ఎంపిపి సుచిత్ర జయప్రకాష్ తదితరులు స్వామి వారిని దర్శించుకొన్నారు. పలమనేరు డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు భద్రతా ఏర్పాట్లు నిర్వహిం చారు. ఇందులో బంగారుపాళ్యం సిఐ లక్ష్మయ్య,ఎస్ఐ రాజశేఖర్ ఇతర సిబ్బంది పాల్గొ న్నారు. గుడియాత్తంకు చెందిన శ్రీమొగిలీశ్వర ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న దానం నిర్వహించారు. రాష్ట్రీయ సేవా సంఘ్, ఆర్యవైశ్య సంఘం, పరిసర గ్రామస్తులు భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

పిండప్రధానానికి తిప్పలు -పట్టించుకోని అధికారులు

శ్రీకాళహస్తి, మార్చి 8 ప్రభాతవార్త : మహాశివరాత్రి అమావాస్యసందర్భంగా స్వర్ణముఖీనదిలో 'పితృ దేవతలకు తర్పాణాలు' వదలటం ఆనవాయితీ.ఈ నేపథ్యంలో స్వర్ణముఖి వద్దున ఈ రెండు రోజులు వందలాది బ్రాహ్మణులు ఉంటారు. ఇక్కడ స్నానఘట్టాలు కూడాఏర్పాటు చేసారు. శుక్రవారం పిండ ప్రధానం, పితృ దేవతలకు తర్పాణాలు వద లాటానికి వచ్చిన వారు పడ్డ ఇబ్బందులు అంతా ఇంతా కాదు.

పారిశుద్ధ్య అధ్వానం:

నదిలో తర్పాణాలువదలటానికి వచ్చిన భక్తులకు కనీస సదుపాయాలు కల్పి ంచటంలో ఇటు అధికారులు అటు పాలకమండలి విఫలమయ్యారని చెప్ప వచ్చు. పర్యవేక్షించాల్సిన ఇంజనీరింగ్ విభాగం పట్టించుకోలేదని నిర్లక్ష్యంగా వ్యవహరించారని చెప్పవచ్చు.గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ఇక్కడ కనీసం పారిశుద్ధ్యంకూడా చేపట్టలేదు. భక్తులు నదీ స్నానమాచరించి వదలిపెట్టి వస్త్రాల గుట్టలు చూపరులను కలవర పెట్టింది. ముక్కులు మూసుకొని నదిలో దిగాల్సి వచ్చింది. దీనికి తోడు నదిలో దిగటానికి సరైన దారి లేదు. ఓ చెక్క మీద నుంచి నదిలోకి దిగాలంటే భయం గుప్పిట్లో కనబడ్డారు. ఇక ఇక్కడ జలవినాయకుని ఆలయం పక్కన ఏర్పాటు చేసిన స్నానఘట్టాలు, ర్యాంప్‌పై ఆకతాయిలు, గంజాయి బ్యాచ్‌లు, మందుబాబులు వాడిన మందు సీసాలతో నిండి ఉంది. నదిపవిత్రను కాపాడాల్సిన దేవస్థానం ఎందుకు స్పందించలేదనేది మరో శేష ప్రశ్న.

ఆలయాలకు కాణిపాకం పట్టువస్త్రసాలు

పాళ్యం తోపు జలకంఠేశ్వరాలయంకు - మొగిలి ఆలయానికి పట్టువస్త్రాలను అందజేస్తున్న కాణిపాకం ఏఈఓ

కాణిపాకం, మార్చి 8 ప్రభాతవార్త: మహాశివరాత్రిని పురస్కరించుకుని జిల్లాలోని పలు ఆలయాలకు కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంతరపున శుక్రవారం స్వామి, అమ్మ వార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు. ఈమేరకు మొగిలి శ్రీమొగిలీశ్వర దేవ స్థానం, బంగారుపాళ్యం మండలం మహాసము ద్రం శివాలయం, తవణంపల్లె మండలంతవణంపల్లె శ్రీకాళభైరేశ్వరాలయం, ఐరాల మండలం మఠంపల్లెలోని శ్రీవీరభద్రస్వామిఆలయం, కుళ్ళంపల్లె శివాలయం, చిత్తూరు రూరల్ మండలం పాళ్యం తోపు జలకంఠేశ్వరాలయాలకు కాణిపాకం దేవస్థానం తరపున పట్టువస్త్రాలను సమర్పించారు. ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి,అర్చకులు, వేద పండి తులు ఆయాఆలయాలకు చేరుకుని పట్టువస్త్రాలను సమర్పించారు. వారికి ఆయా ఆలయాల ధరకర్తలు, పాలకమండలిసభ్యులు,ఉత్స వకమిటీ నిర్వాహకులు ఆలయాల అధికారులు సం ప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. అనంతరం పట్టువస్త్రాలను స్వామి, అమ్మవార్లకు అలంకరించి ప్రత్యేకపూజలు చేశారు. ఆలయ అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

కళ్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలలో "చక్రస్నానం"

చంద్రగిరి, మార్చి 8 ప్రభాతవార్త: కళ్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలలో అంతిమ ఘట్టం చక్రస్నానం వైభవోపే తంగా జరిగింది. శ్రీనివాసమంగాపురంలో వెలసినశ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు పార్థసారధి శుక్రవారం స్వామి వారిని వేకువజామున సుప్రభాతసేవతో మేల్కొలిపి తోమాల సేవ, నిత్యకైంక ర్యాలను నిర్వహించారు. తదుపరి శ్రీవారి ఉత్సవమూర్తిని వివిధ రకాల సుగంధభరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో అలంకరణ గావించారు. ఆగమయుక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. చక్రస్నానం (అవభృథం) లో శ్రీవారి సుదర్శనచక్రంకు (చక్రత్తాళ్వార్‌కు) పుష్కరిణిలో స్నానం నిర్వహించే ముందు శ్రీదేవీ భూదేవీ సమేత స్వామివారికి స్నపన తిరుమంజనం నిర హించారు. ఆలయ ఆవరణలో ధ్వజా అవరోహణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్పెషల్‌గ్రేడ్‌డిప్యూటీఈఓ వరలక్ష్మి, ఏఈఓ యం.గోపినాథ్, సూపరింటెండెంట్స్ తేనెపల్లి వెంకటస్వామి, నర్రా మునిచెంగల్రాయులు, ఆలయ ప్రధాన అర్చకులు బాలాజీ రంగాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, నారాయణాచార్యులు పాల్గొన్నారు.

తలకోన సిద్ధేశ్వరునికి పట్టువస్త్రాల సమర్పణ

యర్రావారిపాలెం మార్చి8ప్రభాతవార్త : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తలకోన సిద్ధేశ్వరస్వామి వారికి శుక్రవారం చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి, తుడాచైర్మెన్ చెవిరెడ్డి మొహి త్‌రెడ్డిలు పట్టువస్త్రాలను సమర్పించారు. ఆయనకు ఆలయ ప్రధాన అర్చకులు ప్రసన్నశర్మ ఆధ్వర్యంలో చైర్మెన్ భూమిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, ఈఓ జయకుమార్‌లు పూర్ణకుంభ స్వాగతం పలికారు.వారి వెంట జడ్పీటీసీ కరుణాకరరెడ్డి, ఎంపీపీ రెడ్డెమ్మ చెంగల్‌రెడ్డి, మండల కన్వీనర్ నాగార్జునరెడ్డి, హరినాథరెడ్డి, ఆలయ పాలక మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

శక్తిస్వరూపిణీకి రాహుకాలాభిషేకం

బోయకొండ(చౌడేపల్లి), మార్చి 8 ప్రభాతవార్త: శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో శక్తిస్వ రూపిణీకి రాహుకాలాభిషేకం జరిగింది. ఉదయాన్నే అమ్మవారికి విశేషాభిషేకం, అలంకరణగా వించారు. రాహు కాలసమయంలో దంపతుల సమక్షంలోజరిగిన అభిషేకం భక్తులను అలరించింది. భక్తులకు పలమనేరుకు చెందినసి ఎస్.నవీన్‌కుమార్‌ఆయన మిత్రలు కూరగాయలు అన్నదాన శిబిరానికి విరాళంగా అందించారు. ఆలయ చైర్మన్ నాగరాజరెడ్డి, ఇఓ చంద్రమౌళి, ధర్మకర్త మండలి సభ్యులు, అధికార, అర్చక, సిబ్బంది వసతులు సమకూర్చారు.

శివ నామస్మరణతో మార్మోగిన కైలాసనాథకోన

నారాయణవనం, మార్చి 8 ప్రభాతవార్త : అరణ్యకండ్రిగ పంచాయితీలోని కైలాసనాథకోన శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివనామస్మరణతో మార్మోగింది. ఉదయం నుంచే కైలాసనాథకోనకు జిల్లా నలుమూలల నుంచే కాకుండా తమిళనాడు రాష్ట్రం నుంచి ఇసుకేస్తేరాలనంత భక్తులు తరలిరావడంతో సందడిగా మారింది.అయితే సాయంత్రా నికి భక్తులు అధికసంఖ్యలో రావడంతో అదుపు చేయడం పోలీసులకు తల నొప్పిగా మారి ంది. భక్తులకునెల్లూరు జిల్లా మనుబోలు మండలం కొండూరు కు చెందిన శ్రీ గురుదత్త భగవాన్ కెయం చంద్రమౌళీస్వామి గత 35 ఏళ్లగా ఉచితంగా అన్నదానం చేస్తున్నారు. ఆర్టీసి అధికారులు భక్తుల రద్దీని దృష్టిలో వుంచుకొని పుత్తూరు-కైలాసనాథకోనమధ్య బస్సులను నడిపారు. అలాగే నారాయణవనంలో వెలసిన టిటిడి అలయం చంపకవల్లీ సమేత పరాశరేశ్వరస్వామి ఆలయం, సముదాయంలో ఆగస్తేశ్వరస్వామిఆలయం, తుంబూరులోని తుంబూ రీశ్వరుని ఆలయంలోను మహాశివరాత్రి వేడుకలను నిర్వహించారు. పాల మంగళం ఉత్తరపుకండ్రిగలో కమలవల్లీ సమేత పాలీశ్వరస్వామి ఆలయంలో మహా శివరాత్రి సందర్భంగా ఘనంగా పూజలను చేశారు. ఈ సందర్భంగా పుత్తూరు రూరల్ సిఐ భాస్కర్‌నాయక్ ఆధ్వర్యంలో నారాయణవనం ఎస్ఐ ఎం పరమేష్‌నాయక్ తన సిబ్బంది, స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్తీక్ వారి సిబ్బంది, పోలీసు సిబ్బందితో గట్టి బందోబస్తును చేపట్టారు. ఈ కార్యక్రమంలో కోన చైర్మన్ ఇ సుబ్రమణ్యంయాదవ్, మాజీ చైర్మన్ బత్తల భాస్కర్‌యాదవ్, ఇఓ ఎం కృష్ణానాయక్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆరిమాని గంగమ్మకు నారాయణస్వామి ప్రత్యేక పూజలు

ఎస్ఆర్‌పురం, మార్చి 8 ప్రభాతవార్త: కార్వేటి నగరం మహారాజ వారి ఇలవేల్పు తయ్యూరు పాయకట్టు ఆరిమాను గంగమ్మకు మహాశివరాత్రి పురస్కరించుకొని శుక్రవారం డిప్యుటీ సిఎం నారాయ ణస్వామి, జిడినెల్లూరు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త కృపాలక్ష్మీలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వెంకటాచలపతి వారికి తీర్థ ప్రసాదాలు అంద జేశారు. డిప్యుటీ సిఎం నారాయణస్వామి ఆలయపాలక మండలితో ప్రమాణ స్వీకారంచేయించారు. ఆలయ ధర్మకర్త యార్వలింగారెడ్డి, సభ్యులుమునికృష్ణ, జ్యోతి, మంగమ్మ, మనోరమ, మంజుల, కుట్టెమ్మ, మునెమ్మలు ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయ ఈఓ తిమ్మారెడ్డి ఈ కార్యక్రమానికి హాజరుకాకపోవడం చర్చనీయాం శమయ్యింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వెంకటాచలపతి,జడ్పీటిసీ రమణప్రసాద్‌రెడ్డి, మాజీ జడ్పీ టిసీ గురువారెడ్డి, ఎస్ఆర్ పురం సర్పంచ్ హరిత కుప్పయ్య, నాయకులు జనార్ధన్, బాలకృష్ణ యాదవ్, ఎద్దుల హరిరెడ్డి, కాలప్ప పాల్గొన్నారు.

రుద్రునికి "నమ:శ్శివాయ"...నామంతో ప్రత్యేక పూజలు

తిరుమల,మార్చి 8 ప్రభాతవార్త ప్రతినిధి: వైఖానస ఆగమోక్తంగా పూజలు జరిగే తిరుమలలో నిత్యం గోవింద నామస్మరణలు మారు మోగుతాయి. మహాశివరాత్రి పర్వదినాన క్షేత్రపాలకుడు రుద్రుడికి శుక్రవారం గోగర్భం సమీపంలో ప్రత్యేక పూజలు జరిగాయి. స్థానిక భక్తులతో బాటు ఆలయ అర్చకులు రుద్రునికి విశేష అభిషేకాలు, పూజలు, నైవేద్యం సమర్పణ చేశారు. "ఓమ్‌శివోహం... నమ:శ్శివాయ" భక్తుల నామంతో మిన్నంటాయి.

వేదోక్తంగా బృహదీశ్వరస్వామి ఆలయ కుంబాభిషేకం

తిరుపతి,మార్చి 8ప్రభాతవార్త: ఎస్వీ వేద విశ్వవిద్యాలయం ప్రాంగణంలో బృహదీశ్వరస్వామి ఆలయ కలశస్థాపన, కుంబాభిషేకం వేడుకగా జరిపించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఈ బృహదీశ్వర స్వామి ఆలయం నిర్మించి శాస్త్రోక్తంగా పూజలు చేశారు. మహా పూర్ణహుతి కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, జెఈఓ వీరబ్రహ్మం, పిఆర్‌ఓ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి పూజల్లో మంత్రి రోజా

పుత్తూరురూరల్, మార్చి 8 ప్రభాతవార్త: మహాశివరాత్రిని పురస్కరించుకుని పుత్తూరురూరల్, మండలంలోని పలు ఆల యాల్లో నిర్వహించిన పూజల్లో మంత్రి రోజా పాల్గొన్నారు. వేణుగోపాల పురం శ్రీ నాగిలేరు సదాశివేశ్వర స్వామి దేవాలయం, తొరూరు పంచాయతీలో శ్రీ కామాక్షి సదాశివేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పుత్తూరు శివాలయంలో, దిగువగూళూరు చెరువు కట్టమీద వెలసి ఉన్న కావేరి సివలింగేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన మహాశివరాత్రిఉత్సవాల్లో మంత్రి పాల్గొన్నారు. మంత్రికి ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొన్ని సంస్కరణలు ఆచరణ సాధ్యం కానివి

భక్తులకు సుదర్శనం-అధికారులకు ప్రసంశలు

(శ్రీకాళహస్తి, ప్రభాతవార్త)

శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి పర్వదినాన ఎన్నో సంస్కరణలు, ఎన్నో ఆలోచనలు,ఎన్నో పరిశీలనలతో క్యూలైన్లు రూపకల్పన చేసినా భక్తులకు తిప్పలు తప్పలేదు.ఆలయంలో స్వామి అమ్మవార్లను సుదర్శనం చేసుకున్నా మనే సంతృప్తి కన్నా బయటకు వచ్చిన తరువాత పలు బాధలు చోటు చేసుకున్నాయి.ధార్మికకేంద్రాల్లో కొన్ని అలోచనలు అమలు జరగవు. ఇంజనీర్లు, పోలీసులు ఎన్నో ఆలోచనలురూపకల్పన చేసి ఆచరించడానికి ప్రయత్నించినా ఆచరణసాధ్యం కాలేదు.ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఏమో అమ్మవారి గర్భగుడి వద్ద, శాసనసభ్యుడు స్వామి గర్భగుడి వద్ద తిష్టవేశారు.కానీ క్యూలైన్లు పర్యవేక్షణ కొరవడింది.అధికారులు ఎంతో శ్రమపడి రూపకల్పన చేసిన క్యూలైన్లు సత్ఫలితాలనిచ్చాయి. వచ్చిన జనం అంతా ఒక్క దక్షిణ గోపురం నుంచి కన్నప్ప కొండపై నుంచి బయటకు వెళ్ళాలంటే అక్కడ క్యూలైర్లు ఏర్పాటుచేయటంతో ఎంతో ఇబ్బంది కల్గింది.బిక్షాల గోపురం, శివయ్య గోపురాలు వద్ద నుంచి ప్రవేశం కల్పించినా సరైన సమాచారం లేకపోవటంతో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. కొందరు ప్రజాప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు కూడా టిక్కెట్లు కొనినప్పటికి ప్రయోజనం లేకపోయింది.

మహాశివరాత్రి పూజల్లో....టిటిడి ఛైర్మన్ భూమన, ఈఓ ధర్మారెడ్డి

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం రాత్రి సి.రామాపురం శిద్ధే శ్వరతీర్థ బ్రహ్మర్షి ఆశ్రమంలో జరిగిన పూజల్లో టిటిడి ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి, ఈఓ ఏవి ధర్మారెడ్డి

ప్రభాతవార్త-తిరుపతి

ఆపద్బంధు సీఎం సహాయనిధి - మంత్రి

నగరి, మార్చి 8 ప్రభాతవార్త: ప్రమాదాలతోను,ఆరోగ్య పరిస్థితుల కారణంగానో బాధింపబడిన కుటుంబాలకు ఆపద్బంధులా సీఎం సహాయనిధి నిలుస్తోందని, బాధిత కుటుంబాల్లో వెలుగులు నింపుతోందని మంత్రి రోజా అన్నారు. శుక్రవారం తన నివాస కార్యాలయం వద్ద 7 మందికి రూ.39 క్షల సీఎం సహాయనిధి చెక్కులను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణ, ఆదపలో ఉన్నవారిని ఆదుకోవడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. విజయపురంమండలం మాధవరంలో విద్యుత్‌షాక్‌తో మృతి చెందిన ఆశీర్వాదం కుటుంబానికి రూ.5 లక్షలు, విజయపురంలో చెరువులో పడి చనిపోయిన టి.కుమార్‌కుటుంబానికి రూ.3 లక్షల మేర సీఎం సహా యనిధి అందిస్తున్నామని ఇలా 7గురికి రూ.39 లక్షల మేర ఆర్థిక సాయం అందుతోందన్నారు. నగరి3: బాధిత కుటుంబాలకు సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న మంత్రి రోజా

రూ.1.45 కోట్లతో నాలుగుమాడవీధి దీపాలు ప్రారంభం

శ్రీకాళహస్తి,మార్చి 8 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి పట్టణం నాలుగు మాడ వీధుల్లో కొత్త అందాలను ఆపాదించుటకు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పట్టుబట్టి మూడేళ్ళుగా చర్యలు తీసుకున్నారు.గత ఏడాది రూ.14కోట్లతో నాలుగు మాడవీధుల్లో భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసారు.కానీ వీధి దీపాలు లేకపోవటంతో లోటుగా కనబడింది. తేరువీధిలో నంది,నెహ్రూవీధిలో సాలెపురుగు,బజారువీధిలోఏనుగు,నగరివీధిలో సర్పంను రూపకల్పన చేసారు. ఈ వీధి దీపాలను శుక్రవారంఉదయం శాసనసభ్యుడు బియ్యపు మధు సూదనరెడ్డి పూజలు జరిపి స్విచ్ ఆన్ చేసారు. ఆయనతో పాటు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ నాగేశ్వరరావు, ఇఇ నూకారత్నం ఉన్నారు.

శాసనసభ్యుని చొరవతో..కనువిందు చేస్తున్న ఫల,పుష్ప విలాసం

ఎమ్మెల్యే బియ్యపు మధుసూధనరెడ్డి అలంకారాల్లో పూలతో పాటు పండ్లతో అలంకారాలు చేయాలని పట్టుబట్టారు. ఆయన అభిరుచి మేరకు కళాకారులతో స్వామి,అమ్మవార్ల ఆలయ గర్భగుడి ముందు అత్యద్భుతంగా అలంకారాలు జరిపించి జనం మెప్పు పొందారు.

పాతికేళ్ళుగా ఇలా చూడలేదు...

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏర్పాట్లు, పూల అలంకరణను చూసినా భక్తులు ఈ ఏడాది ఏర్పాట్లుశ్రీకాళహస్తి మహాశివరాత్రి నిర్వహణ చరిత్రలో 'సువర్ణాక్షరాలతో లిఖించదగినదని' వ్యాఖ్యానించటం గమనించదగ్గ విషయం. స్వామి అమ్మవార్ల గర్భగుడిలోని స్థంభాలకు గతంలో కూడా పలుమార్లు అలంకారాలు చేశారు. తాము ఇలాంటి దర్శనమే కోరుకున్నదని పలువురు వ్యాఖ్యానించారు.

పరమేశ్వరుని సేవలో ఎమ్మెల్యే ఆదిమూలం

నారాయణవనం, మార్చి ప్రభాతవార్త : మహాశివరాత్రిని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం కైలాసకోన స్వామి,అమ్మవారిసేవలో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకు ఛైర్మన్ ఇ సుబ్రమణ్యం యాదవ్, మాజీ ఛైర్మన్ బత్తల భాస్కర్‌యాదవ్, ఇఓ ఎం కృష్ణానాయక్, పాలకమండలి సభ్యులు, అర్చకులు మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ ఘనంగా స్వాగతం పలికారు.